ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

# ప్రజా కలం

Published From Nizamabad

PRAJA KALAM Telugu Daily (తెలుగు దినపత్రిక)

PRGI No.TELTEL/2010/33275

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

బుధవారం | 22-04- 2026 | సంపుటి: 17, సంచిక: 20, నిజామాబాద్, పేజీలు: 8, వెల: 3/- | ఎడిటర్: కలకొండ రామకృష్ణ

## భూ రికార్డుల్లో

# సువర్ణాధ్యాయం..!

### కూసుమంచిలో సర్వే మ్యాప్‌తో తొలి రిజిస్ట్రేషన్.. రాష్ట్రంలో కొత్త శకం

- భూధార్‌తో రైతు హక్కుకు శాశ్వత భరోసా.. పాలేరు గడ్డపై సంస్కరణల జెండా
- ఐదు జిల్లాల్లో ప్రయోగాత్మకంగా 'భూభారతి' అమలుకు మంత్రి పొంగులేటి అంకురార్పణ



పాలేరు ఏప్రిల్ 21( ప్రజా కలం న్యూస్ )

తెలంగాణ రెవెన్యూ చరిత్రలో మంగళవారం ఒక చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. ఏళ్ల తరబడి రైతులను వేధిస్తున్న భూ తగాదాలకు చరమగీతం పాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'సర్వే మ్యాప్ ఆధారిత రిజిస్ట్రేషన్' ప్రక్రియ పట్టాలెక్కింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తన సొంత నియోజకవర్గమైన పాలేరులోని కుసుమంచి మండలం నుంచి ఈ విప్లవాత్మక మార్పుకు అంకురార్పణ చేశారు. రైతు జీవితం భూమితో ముడిపడి ఉందని, ఆ హక్కుకు సర్వే మ్యాప్ మరియు భూధార్‌తో రక్షణ కల్పించినప్పుడే రైతు కుటుంబానికి భవిష్యత్తుపై నమ్మకం కలుగుతుందని మంత్రి ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

మ్యాప్ ఉంటేనే రిజిస్ట్రేషన్.. వివాదాలకు శాశ్వత చెక్

గతంలో రిజిస్ట్రేషన్ అంటే కేవలం కాగితాల మీద రాసుకునే దస్తావేజులు మాత్రమే ఉండేవి. దీనివల్ల సరిహద్దు వివాదాలు తలెత్తి రైతులు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూ 'భూభారతి' చట్టం ద్వారా రిజిస్ట్రేషన్ సమయంలో ఆ భూమికి సంబంధించిన స్పష్టమైన సర్వే మ్యాప్ (ఎల్ పి ఎం) ఉండటాన్ని ప్రభుత్వం తప్పనిసరి చేసింది. ఇందులో భాగంగా కూసుమంచి మండలం గట్టు సింగారం గ్రామంలోని సర్వే నంబర్ 156/ఇ/1 లో గల ఒక ఎకరా నాలుగు గుంటల భూమికి సంబంధించి రాష్ట్రంలోనే తొలి 'మ్యాప్ ఆధారిత' రిజిస్ట్రేషన్ జరిగింది. నేలకొండపల్లి మండలం మోటాపురం గ్రామానికి చెందిన రైతు భాగం కిషన్ రావు తన భూమిని, అదే గ్రామానికి చెందిన

తరువాయి 2వ పేజీలో...



## లైఫ్ సైన్సెస్, హెల్త్ కేర్ రంగాల్లో

# అవకాశాలు పుష్కలం

### 'తెలంగాణ - నార్వే వర్కింగ్' గ్రూప్ ఏర్పాటుకు ప్రతిపాదన
### నార్వే ఉన్నత స్థాయి ప్రతినిధుల భేటీలో మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, ఏప్రిల్ 21 (ప్రజాకలం) :

లైఫ్ సైన్సెస్, హెల్త్ కేర్ రంగాల్లో పెట్టుబడులకు తెలంగాణ స్వర్గధామమని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఆయా రంగాల్లో రాష్ట్రంలో కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేసేలా నార్వే పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని ఆ దేశ ఉన్నత స్థాయి ప్రతినిధి బృందాన్ని కోరారు. డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో మంగళవారం ఆ దేశ రాయబారి మే ఎలిన్ స్టెనర్ నేతృత్వంలోని ప్రతినిధుల బృందం మంత్రి శ్రీధర్ బాబుతో ప్రత్యేకంగా భేటీ అయ్యింది. 'తెలంగాణ - నార్వే' దేశాల మధ్య ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై సమగ్రంగా చర్చించింది. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహించేందుకు తీసుకుంటున్న చర్యలను, ఈజ్ ఆఫ్ డూయింగ్ పాలసీలను, పరిశ్రమల ఏర్పాటుకున్న అనుకూలతలు, అవకాశాలను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు.

క్లీన్ ఎనర్జీ, సుస్థిర మౌలిక సదుపాయాల కల్పన, ఎలక్ట్రిక్ మొబిలిటీ, ఆఫ్‌షోర్ విండ్, క్లైమేట్ ఇన్నోవేషన్, గ్రీన్ మ్యాన్యుఫ్యాక్చరింగ్, ఆవిష్కరణల ఆధారిత ఆర్థిక వ్యవస్థలలో 'నార్వే' గ్లోబల్ లీడర్ గా కొనసాగుతోందని కొనియాడారు.

తరువాయి 2వ పేజీలో...

## JEE MAINS SESSION-II - 2026 ఫలితాలలో

# శివాని విద్యార్థుల విశ్వరూపం

హనుమకొండ ఏప్రిల్ 21 ప్రజా కలం ప్రతినిధి

ప్రతిభావంతులైన విద్యార్థులను ర్యాంకర్లుగా తీర్చిదిద్దడం అందరికి సాధ్యవే. కానీ సాధారణ విద్యార్థులను ర్యాంకర్లుగా తీర్చిదిద్దడం శివానికే సాధ్యం అని నిరూపించారు. నేడు ప్రకటించిన JEE MAINS SESSION-II,2026 ఫలితాలలో శివాని జూనియర్ కళాశాల విద్యార్థులు మరోసారి విజయ దుందుభి మోగించారు. సంతోష్ TL070207392, 3335 దేవదాస్, TL070202812, 4706 గణేష్, TL070206080, 8216 చీ.సాయికుమార్, TL 070201340,8292, వెంకీ, TL070203669,9000 జీ.ఐశ్వర్య, TL 070207896, 10583 రోహిత్, TL 07020 2117,10991 సిద్ధార్థ, TL070208684,11868 చరణ్, TL070208438, 13389 బాలకృష్ణ, TL07020625413607 గత కొన్ని సంవత్సరాలుగా కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ఫలితాలను సాధిస్తూ నేడు ప్రకటించిన JEE MAINS SESSION-II- 2026 ఫలితాలలో మరోసారి చరిత్రను తిరగరాస్తూ 168 మందికిగాను124 మంది JEE ADVANCED కు Qualify సాధించిన శివాని విద్యార్థిని విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ స్వామి,ప్రిన్సిపల్స్ .సురేందర్ రెడ్డి, చంద్రమోహన్,డైరెక్టర్లు రాజు, రమేష్ .మురళీధర్, సురేష్, సంతోష్ రెడ్డి,అభినందనలు తెలిపారు. ఈ విజయానికి సహకరించిన కళాశాల అధ్యాపకులకు మరియు విద్యార్థుల తల్లితండ్రులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేసారు.



M. ISHWARYA
H.T.NO.: TL070205134
91



A. NAVYA
H.T.NO.: TL070101389
95

# కేసీఆర్ ప్రశ్నిస్తేనే రైతుబంధు వేస్తావా..



- ఇప్పటివరకు రూ.2వేల కోట్లు మాత్రమే వేసిండు
- ఇంకా 4వేల కోట్ల రైతుబంధు వేయాల్సి ఉంది
- ఆరు నెలలైనా రైతుబంధు పూర్తిస్థాయిలో పడలేదు
- కేవలం మాటలు చెబుతూ రైతు భరోసా డ్రామా ఆడావ్
- మిగతా రైతు భరోసా ఎప్పుడిస్తావ్?
- బడా కాంట్రాక్టులకు డబ్బులు ఉంటాయి కానీ రైతులకు ఉండవా..
- పెట్టుబడి సాయంపై రేవంత్‌ను నిలదీసిన హరీశ్‌రావు

హైదరాబాద్, ఏప్రిల్ 21 (ప్రజాకలం) :

రైతు భరోసా డబ్బులు ఇంకెన్ని రోజులు వేస్తావని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు నిలదీశారు. పంట వేసేటప్పుడు ఇచ్చే రైతుబంధు.. పంటలు కోసే సమయానికి కూడా ఇవ్వడం లేదని మండిపడ్డారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల కోడ్ అయిపోగానే రైతు భరోసా వేస్తా అన్నావ్ కదా.. ఏమైందని నిలదీశారు. మొన్న సిద్దిపేట వస్తే నిలదీస్తారని సగం రైతుబంధు వేశారని హరీశ్‌రావు తెలిపారు. ఇప్పుడు కేసీఆర్ వస్తుండని మరో సగం రైతుబంధు వేసిండని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రశ్నిస్తే.. బీఆర్ఎస్ పోరాడితే తప్ప రైతుబంధు వేయరా అని నిలదీశారు. మున్సిపల్ ఎన్నికల కోడ్ అయిపోగానే రైతుబంధు వేస్తామని చెప్పిండని గుర్తుచేశారు. కానీ ఇప్పటివరకు రూ. 2వేల కోట్లు మాత్రమే వేసిండని తెలిపారు. ఇంకా 4వేల కోట్ల రైతుబంధు వేయాల్సి ఉందని పేర్కొన్నారు. ఆరు నెలలైనా రైతుబంధు పూర్తిస్థాయిలో పడలేదని చెప్పారు. కేవలం మాటలు చెబుతూ రైతు భరోసా డ్రామా ఆడావని మండిపడ్డారు. మిగతా రైతు భరోసా ఎప్పుడిస్తావని ప్రశ్నించారు. బడా కాంట్రాక్టులకు డబ్బులు ఉంటాయి కానీ రైతులకు ఉండవా అని నిలదీశారు. కాళేశ్వరం విషయంలో రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు థ్యాంక్స్ చెప్పారు. మొన్నటిదాకా కాళేశ్వరం కుప్పకూలింది.. కూలేశ్వరం అయ్యిందని అన్నాడని గుర్తుచేశారు. నిన్ననేమో రెండు పిల్లర్లు కుంగాయని అన్నాడని పేర్కొన్నారు. రాష్ట్రంలో సూపర్ కరవు రాబోతుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారని అన్నారు. అప్పుడే రేవంత్ రెడ్డికి సోయి వచ్చిందని అన్నారు. ఎల్‌నినో వస్తుందని ఇప్పుడు రేవంత్ రెడ్డి పరిగెత్తుకెళ్లిండని అన్నారు. కాళేశ్వరం మల్టీ పర్పస్ ప్రాజెక్టు అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కాళేశ్వరంతో కోట్ల మందికి తాగునీరు ఇచ్చామని తెలిపారు. కాళేశ్వరం అంటే ఒక్క బ్యారేజి మాత్రమే కాదని హరీశ్‌రావు తెలిపారు. 240 టీఎంసీల నీటిని వాడుకునే ప్రాజెక్టు కాళేశ్వరమని వివరించారు. రెండు పిల్లర్స్ కుంగితే ఎంత హడావిడి చేశారని మండిపడ్డారు. మూసీకి నీళ్లు తీసుకొస్తామని మల్లన్నసాగర్ దగ్గర కొబ్బరికాయ కొట్టింది కాళేశ్వరమే కదా అని అడిగారు. గంధమల్ల ప్రాజెక్టు కూడా కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమే కదా అని తెలిపారు. ఎల్లంపల్లి నీళ్లు మిడ్ మానేరుకు ఎలా వస్తున్నాయని ప్రశ్నించారు.

JEE-MAINS - 2026 ఫలితాలలో సత్తా చాటిన శివాని విద్యార్థులు

18 ESTD: 2008

JEE-MAINS - 2026 వివిధ క్యాటగిరిలలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన మా ఆణిముత్యాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 3335 M. Santhosh TL070207392 | 4706 B. Devadas TL070202812 | 8216 B. Ganesh TL070206080 | 8292 N. Sai Kumar TL070201340 | 9000 G. Venki TL070203669 | |
| 10583 J. Ishwarya TL070207896 | 10991 L. Rohith TL070202117 | 11868 B. Siddartha TL070208684 | 13389 J. Charana TL070208438 | 13607 J. Balakrishna TL070206254 | 13628 B. Nithin TL070208508 |
| 15281 V. Naveen TL070208063 | 15356 V. Rohith TL070206708 | 15688 M. Jhansi TL070101207 | 16693 N. Sai Kumar TL070203477 | 17534 J. Advith TL070207338 | 17803 L. Ramu TL070202663 |
| 18549 B. Thirupathi TL070204117 | 19006 B. Vinay TL070204746 | 19158 B. Anil Kumar TL070208398 | 19415 B. Jithender TL070200666 | 19551 B. Divya TL070208185 | 20134 B. Kalyan TL070100549 |
| 20419 G. Nishal TL070205459 | 20427 G. Gopi Krishna TL070208140 | 20641 B. Hari Kumar TL070201646 | 20737 G. Vinay TL070205211 | 20978 M. Aishwarya TL070205134 | 21793 A. Navya TL070101389 |

JEE-MAINS - 2026 పరీక్షలో హాజరైన 140 మంది విద్యార్థులలో
JEE-ADVANCE కు అర్హత సాధించిన 84 మంది
మా విద్యార్థులకు హార్థిక శుభాకాంక్షలు

ADMISSIONS OPEN

Now Introducing...
HAPPY VALLEY
IIT / NEET CAMPUS
Ashoka Colony, NGO's Colony Road, Hanumakonda.
A/C CAMPUS

Planning + Hardwork = Success
Shivani
JUNIOR COLLEGES
BHEEMARAM / NGO'S COLONY ROAD, ASHOKA COLONY, HANUMAKONDA
వరంగల్ & హనుమకొండ ✆ 6281938394 (B), 8977192728 (G)

# రక్తదానం చేసిన వైశాలి వెల్నెస్ సెంటర్ నిర్వాహకులు



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి, ఏప్రిల్ 21 (ప్రజాకలం):
మెట్ పల్లి పట్టణానికి చెందిన వైశాలి వెల్నెస్ సెంటర్ నిర్వాహకులు మానె సంతోష్ మంగళవారం రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు జన్మదినం పురస్కరించుకొని పట్టణంలోని రాద్యా బ్లడ్ బ్యాంక్ లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఆయన పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. అత్యవసర సమయంలో ఎవరికైనా రక్తం అవసరం ఉంటే అందుబాటులో ఉన్నవారు రక్తదానం చేయాలని సూచించారు. అంతేకాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తమ నిర్వహిస్తున్న వైశాలి వెల్నెస్ సెంటర్ ను సంప్రదించాలని కోరారు. తమ కేంద్రంలో ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం అందించడానికి న్యూట్రిషన్ తో పాటు పలు ఆరోగ్య సలహాలు సూచనలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి సారించాలని కోరారు. మరిన్ని వివరాలకు 9640169098లో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర నిర్వాహకులు మానె శ్రీలత, వైష్ణవి, బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంపీడీవో వోదెల రామకృష్ణ



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 21( ప్రజా కలం ప్రతినిధి )
ఇబ్రహీంపట్నంమండలపరిధిలోని ఒడ్డెర కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంపీడీవో వోదెల రామకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, పరిశుభ్రత, మెనూ ప్రకారం వంట జరుగుతుందా అనే అంశాలను ఆయన సమగ్రంగా తనిఖీ చేశారు.విద్యార్థులతో మాట్లాడి భోజనం రుచి, పరిమాణం, సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. వంటగది పరిశుభ్రతను పరిశీలించి, సిబ్బందికి అవసరమైన సూచనలు ఇచ్చారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం నాణ్యమైనఆహారంఅందించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను తనిఖీలు చేసిన ఎంపీడీవో





ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 21( ప్రజా కలం ప్రతినిధి ) ఇబ్రహీంపట్నం గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను ఈరోజు ఎంపీడీవో వోదెల రామకృష్ణ పరిశీలించారు. గ్రామంలో చేపడుతున్న బౌండరీ ట్రెంచ్ పనులను ఆయన సమగ్రంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగాకూలీలతో.మాట్లాడిన ఎంపీడీవో,పనులను నాణ్యతతో నిర్వహించాలని సూచించారు. అలాగే ఎక్కువ సంఖ్యలో కూలీలు హాజరై పనులను వేగవంతం చేయాలని తెలిపారు.ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామ అభివృద్ధికి ఉపయోగపడే విధంగా పనులు సక్రమంగా చేయాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ అంజయ్య పాల్గొన్నారు.

## వరిధాన్య సేకరణ ప్రక్రియను పారదర్శకంగా,

# వేగవంతంగా నిర్వహించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతా**




జగిత్యాల్ ప్రతినిధి ఏప్రిల్ 21 (ప్రజా కలం) జగిత్యాల జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో 'రా' బాయిల్డ్ రైస్ మిల్లర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో యాసంగి 2025-26 వరిధాన్య సేకరణ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, వేగంగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత సంబంధిత అధికారులను మరియు రైస్ మిల్లర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత మాట్లాడుతూ యాసంగి సీజన్కు సంబంధించి ధాన్యం కొనుగోలు, దిగుమతుల్లో ఎటువంటి జాప్యం జరగకుండా చూడాలని, లారీల అన్-లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని మిల్లర్లకు సూచించారు. మిల్లుల వద్ద ధాన్యం లారీలు నిల్వలు పేరుకుపోకుండా ఉండాలంటే సరిపడా సంఖ్యలో హమాలీలను ముందస్తుగానే ఏర్పాటు చేసుకోవాలని స్పష్టం చేశారు. రబీ 2024-25 డ ఖరీఫ్ 2025-26 ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు కస్టమ్ మిల్లింగ్ రైస్ ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు వరిధాన్యం చేరే వరకు పౌర సరఫరా నాయబ్ తహశీల్దారులు, సివిల్ సప్లై ఇన్స్పెక్టర్లు, జీపివో లు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం, రైస్ మిల్లర్లు, ట్రాన్స్ పోర్టర్ట్ లు సమన్వయం చేసుకుని ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా మరియు వేగవంతంగా అయ్యేలా అన్ని రకాల ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా మేనేజర్ (సివిల్ సప్లైస్) జితేంద్ర ప్రసాద్, నాయబ్ తహశీల్దారులు, సివిల్ సప్లై ఇన్స్పెక్టర్లు, జిల్లాలోని రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# ఈత సరదా విషాదంగా మారకూడదు

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ - మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు**

**- చిన్న నిర్లక్ష్యం ప్రాణ నష్టానికి దారితీయవచ్చు**

జగిత్యాల ప్రతినిధి ఏప్రిల్ 21 (ప్రజా కలం)
వేసవికాలంలో పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో పిల్లలు, యువకులు ఈత నేర్చుకోవడానికి చెరువులు, కాలువల వద్దకు ఈతకు వెళ్లే అవకాశం ఉన్నందున ప్రమాదాలు జరిగి నీటిలో మునిగి ప్రాణ నష్టం జరుగుతుండటం వలన అందరూ ఈ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈత సరదా విషాదంగా మారకూడదు అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు.



ఈత రానివారు బావులు, చెరువుల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని ఈతను నేర్చుకునే వారు వారి తల్లిదండ్రుల సమక్షంలో నేర్చుకోవాలని సూచించారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలను చెరువుల వద్దకు కాలువల వద్దకు కుంటలు వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏదైనా అనుకోని సంఘటన జరిగినట్లయితే పిల్లల ప్రాణానికి ప్రమాదమని ఇట్టి విషయంలో తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకొని పిల్లలను యొక్క కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు.

**మైనర్ లకు వాహనాలు ఇవ్వకండి - ఎస్పీ**

జిల్లా వ్యాప్తంగా మైనర్ డ్రైవింగ్ లపై ప్రత్యేక శ్రద్ధ ఉంచడం జరిగినదని తల్లిదండ్రుల, మైనర్లకు వాహనం ఇవ్వకూడదని, వాహనం ఇచ్చినచో వారు తెలిసి తెలియని డ్రైవింగ్ తో వాహనం నడవటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, దానితో వారికి, ఎదుటి వ్యక్తులకు ప్రమాదం జరగటం వల్ల రెండు కుటుంబాలు నష్ట పోతున్నాయని మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ఒకవేళ మైనర్ కు వాహనం ఇచ్చి ఏదైనా ప్రమాదం జరిగిన లేదా మైనర్ డ్రైవింగ్ చేస్తూ వాహనం తో పట్టుబడిన వాహన యజమాని పై కేసు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.

# కోరుట్ల గడిబురుజుల స్థలాల రక్షణే లక్ష్యంగా నిరసన దీక్ష

**- వి ఎల్ టి రద్దు చేసి అవినీతికి పాల్పడ్డ అధికారిని సస్పెండ్ చేయాలి**

**- దీక్షకు సంఘీభావం ప్రకటించిన బిజెపి నాయకులు**

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఏప్రిల్ 21 (ప్రజా కలం)
కోరుట్లలో పాత మున్సిపల్ కార్యాలయం వద్ద అఖిలపక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గడిబురుజు ఖాళీ స్థలాల్లో అవినీతికి పాల్పడిన రియల్టర్లు, మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని వాటి పరిరక్షణే లక్ష్యంగా మంగళవారం నిరసన దీక్ష ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గడిబురుజుల చారిత్రాత్మక ప్రాధాన్యతను కాపాడాలని, కోనేరును సంరక్షించాలని, ఇప్పటికే పూజలు జరుగుతున్న మైసమ్మ తల్లికి పూర్తి స్థాయి దేవాలయం నిర్మించాలని డిమాండ్ చేశారు.అలాగే ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఆ ప్రాంతంలో కూరగాయల మార్కెట్ మరియు పార్క్ ఏర్పాటు చేయాలని, ప్రతీ ఏటా జరిగే మహిషాసుర మర్దిని ఉత్సవాలకు సంబంధించిన స్థలాన్ని యదావిధిగా కొనసాగించాలని కోరారు.గడిబురుజుల ఖాళీ స్థలాలకు జారీ చేసిన వి ఎల్ టి లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన దీక్ష చేపట్టారు. ఈ నిరసనకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ అనూప్ రావు, ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, బిజెపి నాయకులు సుడవేని మహేశ్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అఖిలపక్ష ప్రజాసంఘాల కోరుట్ల గడిబురుజుల పరిరక్షణ కమిటీ కన్వీనర్ మొహమ్మద్ ముజాహిద్ మాట్లాడుతూ, గడిబురుజుల స్థలాలకు ఇచ్చిన వి ఎల్ టి లను వెంటనే రద్దు చేయాలని, భూ అక్రమ దందాల నుండి ఈ భూములను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ పోరాటం పూర్తిగా కోరుట్ల ప్రజల హక్కుల కోసం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. వి ఎల్ టి ని పూర్తిగా రద్దు చేయబడే వరకు, అలాగే




గడిబురుజుల ప్రాంతంలో కూరగాయల మార్కెట్ మరియు పార్క్ ఏర్పాటు అయ్యే వరకు ఈ ఉద్యమం నిరంతరం కొనసాగుతూనే ఉంటుందని ఆయన హెచ్చరించారు.అలాగే ఈ సమస్యను తక్షణమే పరిష్కరించడానికి అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, ప్రజా ప్రతినిధులు ఏకమై ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గడిబురుజుల గ్రామకంఠ భూములు కోరుట్ల ప్రజల సామూహిక ఆస్తి అని, వాటిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని తెలిపారు. ఈ ఉద్యమం ఏ ఒక్క వ్యక్తి లేదా పార్టీ కోసం కాదని, ఇది పూర్తిగా ప్రజల హక్కుల కోసం జరుగుతున్న పోరాటమని పేర్కొన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని, గడిబురుజుల భూములను కాపాడుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులు చెన్న విశ్వనాథ్, డాక్టర్ పేట భాస్కర్, తుమ్మనపల్లి శ్రీనివాస్ బాబు, సుతారి రాములు, సయ్యద్ అన్వర్, ఎం.ఏ. ముజీబ్ రహ్మాన్, చింతా భూమేశ్వర్, షాహేద్ మహ్మద్ షేక్, పోతాని సత్యం. ఎన్. గంగాధర్, జక్కుల శంకర్, గణేశ్,ఎం. రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పార్వతి కోటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

**- స్వామి వారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించిన మంత్రి అడ్లూరి, ఎంపీ వంశీకృష్ణ**

వెల్గటూర్, ఏప్రిల్ 21 : ( ప్రజా కలం ప్రతినిధి )
జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్ మండలం కోటిలింగాల గ్రామం లో శ్రీ పార్వతీ కోటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల లో భాగంగా కళ్యాణ మహోత్సవం ఆలయ కమిటీ చైర్మన్ పూదరి రమేష్, ఈవో కాంతరెడ్డి ఆధ్వర్యం లో కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్య క్రమానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించారు. అనంతరం ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్వామి వారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించి ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్న ఆలయ కమిటీ చైర్మన్ పూదరి రమేష్ దంపతులు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎండపల్లి సింగిల్ విండో చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి దంపతులు కళ్యాణ కార్యక్రమం లో పాల్గొన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, వెల్గటూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గోల్ల తిరుపతి డైరెక్టర్లు పాల్గొన్నారు. ఉదయం స్వామివారికి విశేష పల పంచా మృతాల తో రుద్రాభిషేకం, అలాగే స్వామివారి హోమం, కల్యాణ మహోత్సవం అనంతరం త్రిశూల స్నానం చేయడం జరిగింది. దేవాలయం ను రాబోవు పుష్క రాల వరకు ప్రభుత్వం అత్యధిక నిధులు తెప్పించి దీన్ని ఒక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయుటకు కృషి చేస్తానని మంత్రి అన్నారు అలాగే 2027 లో జరిగే పుష్కరాల లో మన ఆలయం టైరు టు కింద ఉన్న అటువంటి దానిని టైర్ వన్ కిందకు మార్చి అత్యంత ఎక్కువ నిధులు వచ్చే విధంగా కృషి చేసినందుకు గాను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు దేవాలయ పాలకవర్గం, ఈవో, అర్చక సిబ్బంది ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. ఈ సంద ర్భంగా పాల్గొన్న మేరుగు మురళి, లక్ష్మణ్, శ్రీకాంత్ రావు, శ్రీనివాస్, సర్పంచులు దేవాలయ ధర్మ కర్తలు, కోటి లింగాల గ్రామ సర్పంచ్ పి కోటయ్య, గ్రామ వార్డు సభ్యులు, ఎమ్మార్వో శేఖర్, ఎంపీడీవో, గ్రామ పంచాయ తీ కార్యదర్శి ఎన్నమనేని






శ్రీనివాస రావు, ఎంఈఓ, పలు శాఖల అధికారులు, నాయకులు, భక్తులు, ప్రజలు, పెద్ద ఎత్తున ఇట్టి కల్యాణ మహోత్సవం లో పాల్గొ నడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం అన్నదాత గా జగిత్యాల మణికంఠ గ్రూప్ ఆఫ్ బత్తిని రమేష్ మిత్రులు అన్న ప్రసాదం వితరణ చేయడం జరిగింది. అలాగే దేవాలయం నకు ఈ కళ్యాణ మహోత్సవానికి సహ కరించిన దాతలకు ప్రత్యే కంగా ఆలయం తరఫున కృత జ్ఞతలు తెలిపారు. స్వామి వారి పల్లకి సేవ కార్యక్రమం ఉంటుంది ఇట్టి ఉత్సవాలు శివకిరణ్ శర్మ ఆధ్వర్యం లో నిర్వహించడం జరిగింది. ఈ కళ్యాణ మహో త్సవానికి సహకరించిన అధి కారులు, ప్రజా ప్రతినిధుల కు ఆలయ కమిటీ చైర్మన్ పూదరి రమేష్, కార్యనిర్వహణ అధికారి కాంత రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జీ రెడ్డి మహేందర్ రెడ్డి దంపతులు, సింగిరెడ్డి లింగారెడ్డి, కందికట్ల అమృత-రాజేష్, బెడ్డల ప్రవీణ్, దేవాలయ పాలకవర్గం, ఏఎంసి డైరెక్టర్ పోలోజు శ్రీనివాస్, కాడే సూర్యనారాయణ ఎలేటి చంద్రారెడ్డి దంపతులు, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

# నిధులు మంజూరు చేయాలి

**- రాజ్యసభ ఎంపీ వేం నరేందర్ రెడ్డి ని కలిసిన కూన గోవర్ధన్**



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఏప్రిల్ 21 (ప్రజా కలం)
హైదరాబాద్ లో నూతనంగా రాజ్యసభ ఎంపీ గా నియమితులైన వేం నరేందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసినట్లు మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ తెలిపారు. మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ కి సంబంధించిన వసతులు, మహిళలకు సంబందించిన టాయిలెట్లు, ప్లాట్ ఫామ్, షెడ్డునిర్మాణం కు నిధులను మంజూరు చేయాలని చేయాలని కోరినట్లు వెల్లడించారు. మార్కెట్ ఆఫీస్ కి సంబంధించిన పెండింగ్ బిల్లులను ఇప్పించాలని కూడా కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూన సాయితేజ, తదితరులు పాల్గొన్నారు.

# నేడు బేస్ బాల్ జిల్లా స్థాయి ఎంపికలు

**- అర్హులైన క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి**

ఎండపల్లి, వెల్గటూర్ ఏప్రిల్ 22 : ( ప్రజా కలం ప్రతినిధి )
జగిత్యాల లోని వివేకానంద మినీ స్టేడియంలో జిల్లా స్థాయి బేస్ బాల్ క్రిడలో ఎంపికలు జరుగను న్నాయని అర్హులైన క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా బేస్ బాల్ అధ్యక్ష, కార్యదర్శులు అమర్నాథ్ రెడ్డి, గంగాధర్ లు కోరారు. 2011-2013 మధ్యలో జన్మించిన క్రీడాకారులు తమ ఆధార్ కార్డు, మూడు ఫోటోల తో నేడు మంగళవారం రోజున జరిగే సెలెక్షన్ కు ఉదయం 9 గంటల వరకు హాజరు కావాలని అమర్నాథ్ రెడ్డి గంగాధర్ తెలిపారు.

# శ్రీ భక్తాంజనేయ స్వామి వారికి వెండి కిరీటం బహుకరణ

**- జాజాల అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో 21 తులాల వెండి కిరీటం ఆలయ చైర్మన్ కు అందజేత**



ఎండపల్లి, ఏప్రిల్ 21 : ( ప్రజా కలం ప్రతినిధి )
జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామం లో మంగళవారం రోజున జాజాల అరుణ్ కుమార్ తండ్రి సత్తయ్య ఆధ్వర్యం లో 21 తులాల వెండి కిరటం దాదాపు ఒక లక్ష రూపాయల కిరీటాన్ని చేయించి బహుకరించారు. శ్రీ భక్తాంజనేయ స్వామి వారి ఆలయ చైర్మన్ పొన్నం కిరణ్ గౌడ్, ప్రధానార్చ కులు ఆరుట్ల రంగాచారి కి అందజేశారు. చైర్మన్ పొన్నం కిరణ్ గౌడ్ మాట్లాడుతూ భక్తాంజనేయ స్వామి వారి దివ్య ఆశీస్సులు జాజాల అరుణ్ కుమార్, వారి కుటుంబ సభ్యులకు ఆంజనేయస్వామి కరుణ కటాక్షం ఎల్లవేళలా ఉండాలని వారు కోరుకోవడం జరిగిందన్నారు ఈ కార్యక్రమం లో ఆలయ చైర్మన్ పొన్నం కిరణ్ గౌడ్, గొల్లపెల్లి అంజి, భక్తులు, ఆలయ ప్రధాన అర్చకులు ఆరుట్ల రంగాచారి, జాజాల అరుణ్ కుమార్ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నట్లు శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయ చైర్మన్ పొన్నం కిరణ్ గౌడ్ తెలిపారు.

# పని భారం ఎక్కువై ఉరి వేసుకుని యువకుడు మృతి

**- తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్ఐ మహేష్**



ధర్మపురి, ఏప్రిల్ 21 : ( ప్రజా కలం ప్రతినిధి )
సైదాపూర్ మండలం వెన్నెంపల్లి గ్రామానికి చెందిన మొలుగురి రాజయ్య కు ఇద్దరు కుమారులు పెద్ద కొడుకు అయినా మోలుగురి అరుణ్ వయస్సు (28) సంవత్స రాలు కరీంనగర్ లోని ఒక ప్రైవేటు బ్యాంకులో కలెక్షన్ ఏజెంట్ గా పని చేస్తున్నాడు అయితే పని ప్రదేశం లో ఒత్తిడి, పని భారం ఎక్కువై తన యొక్క స్కూటీ తో తేదీ 19.04.2026 ఆదివారం రోజున ధర్మపురి లోని ఒక ప్రైవేట్ లాడ్జ్ నందు రూమ్ తీసుకొని అందులో ఉన్న బెడ్ షీట్ తో ఫ్యానుకు ఉరి వేసుకుని చనిపోయాడు. లాడ్జి సిబ్బంది ఉదయం తలుపు కొట్టి తీయక పోయేసరికి పోలీసు వారిని పిలు వగా వారు వెళ్లి చూసేసరికి యువకుడు ఉరి వేసుకొని చనిపోయి ఉన్నాడు. వెంటనే వారి తల్లిదండ్రులకు సమాచారం అందించడం జరిగింది. మృతుడి తండ్రి అయిన మొలుగూరి రాజన్న ధర్మపురి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ధర్మపురి ఎస్ సై జి మహేష్ తెలిపారు.

# పైడిమడుగులో శివాజీ విగ్రహావిష్కరణ



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఏప్రిల్ 21 ( ప్రజా కలం) కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో శ్రీశ్రీశ్రీ చత్రపతి శివాజీ, వివేకానందుడు, ఒడ్డెర ఓబన్న విగ్రహాలను ఆవిష్కరించారు. పండగ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమాల అనంతరం అక్షయ తృతీయను పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించగా, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోల్కొండ నాగరాజు, విశిష్ట అతిథులు శ్రీశ్రీశ్రీ జగదీశ్వరానందగిరి స్వామి, బోధన్ కు చెందిన సింధు దీదీ లు పాల్గొని గోమాత పూజ, హిందూ సమ్మేళనాన్ని నిర్వహించారు.రాష్ట్రీయ శివాజి సేన కమిటి, యువజన సంఘాలు, మహిళా సంఘాలు, కుల సంఘాలు, పైడిమడుగు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అనంతరం పెద్ద ఎత్తున అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రజా కలం

బుధవారం, ఏప్రిల్ 22, 2026

# ఎన్డీయే నెక్ట్స్ ఏంటీ...

పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలలో ప్రభుత్వం ప్రతిపాదించిన మూడు బిల్లులు వీగిపోతాయని ఆరవ తరగతి చదివే విద్యార్థి కూడా చెప్పగలడు. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే హాజరయిన సభ్యులలో తప్పనిసరిగా మూడింట రెండువంతుల బలం ఉంటే తప్ప సాధ్యం కాదన్న విషయం నరేంద్ర మోడీకి, ఆయన ప్రభుత్వంలోని పెద్దలందరికీ బాగా తెలుసు. అయినా సరే, కేంద్ర ప్రభుత్వం ఈ మూడు బిల్లులను ప్రతిపాదించేందుకు ఈ సమయాన్ని ఎందుకు ఎంచుకున్నట్టు? ఇందులో ఒకటి చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లు. రెండవది నియోజక వర్గాల పునర్విభజనకు సంబంధించినది. మూడవది కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల సవరణకు సంబంధించిన బిల్లు. నిజానికి మామూలు పరిస్థితుల్లో ప్రతిపక్షాలు కూడా వీటిని వ్యతిరేకించవలసిన అవసరం లేదు. ముఖ్యంగా మహిళా రిజర్వేషన్ బిల్లు. ఈ బిల్లు నిజానికి 2023లోనే ఏకగ్రీవంగా పార్లమెంట్ ఆమోదం పొంది ఉన్నది. దానిని ప్రస్తుతం డీలిమిటేషన్‌తో లింక్ చేస్తూ తీసుకురావడాన్ని ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు యోగేంద్ర యాదవ్ భాషలో చెప్పాలంటే ప్రతిపక్షాలను వాటికి ఆమోదం కానీ అంశంలో ఒప్పించేందుకు ఒక చీరను చుట్టి తీసుకొచ్చారు. పోలిక అభ్యంతరకరంగా ఉండవచ్చు కానీ ఆయన ఉద్దేశం డీలిమిటేషన్ బిల్లును మహిళా రిజర్వేషన్ బిల్లు ముసుగులో తీసుకువచ్చారు అని. ఒకవైపు ఐదు రాష్ట్రాలలో శాసనసభ ఎన్నికలు జరుగుతుండగా, ముఖ్యమైన రెండు రాష్ట్రాలలో (పశ్చిమ బెంగాల్, తమిళనాడు) పోలింగ్ ఇంకా జరగాల్సి ఉండగా ఇంత హడావుడిపడి బిల్లులు ఎందుకు ప్రవేశపెట్టాలనుకున్నట్టు? 2029 ఎన్నికలలో మహిళాబిల్లుకు విపక్షాలు అడ్డుకొట్టాయన్న నినాదం తీసుకుని జనంలోకి వెళ్ళే ఆలోచన బిజెపి చేస్తున్నదని. అదే నిజమని ఒకటికి రెండుసార్లు శుక్రవారం సభలోపలా వెలుపలా జరిగిన సంఘటనలు స్పష్టం చేశాయి. సభలో రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయిన వెంటనే భారతీయ జనతా పార్టీ, దాని మిత్రపక్షాల మహిళాసభ్యులంతా ముందే తయారు చేయించి పెట్టుకున్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేయడం ఒక ఉదాహరణ. అంతేకాదు, అంతకు ముందురోజు రాత్రి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వయంగా దేశంలోని మహిళలంతా తమవైపు చూస్తున్నారనీ, విపక్షాలు మద్దతు ఇవ్వకపోయినా, బిల్లు వీగిపోయినా తనకే లాభం అని చేసిన హెచ్చరికలాంటి వ్యాఖ్యలు అయినా, చివరగా చర్చకు సమాధానమిస్తూ హోంమంత్రి అమిత్ షా మాట్లాడిన మాటలు అయినా కచ్చితంగా ఈ సవరణ బిల్లు వీగిపోనున్నదని వారికి ముందే తెలుసునన్న విషయం స్పష్టం చేశాయి. అంతేకాదు, ఇదంతా మోడీ ప్రభుత్వం ఒక రాజకీయ ఎత్తుగడగా చేసిందని అర్థమైంది. ఈ బిల్లును వ్యతిరేకించడానికి మొత్తం ప్రతిపక్షం ఒక్కటైందన్న విషయం కూడా రాహుల్ గాంధీతో సహా ప్రతిపక్ష సభ్యులందరి మాటల్లో స్పష్టంగా అర్థం అయింది. ప్రజాస్వామ్యంలో ఒక్కోసారి ప్రతిపక్షానిది పైచేయి కావడం పెద్ద విశేషమేమీ కాదు. ప్రజాస్వామ్యానికి ఉండే గొప్పతనమే అదని మర్చిపోకూడదు. గెలుపు ఓటముల మాట అలా ఉంచితే ఎన్‌డిఎ ఎందుకు ఇలా చేసింది? ప్రతిపక్షాలు ఎందుకు దీనిని వ్యతిరేకించాయి? లోకసభలో ఓటింగ్ పూర్తయి మహిళా బిల్లు వీగిపోయిందన్న వార్త వెలువడిన క్షణాల్లోనే ఫెమినిస్టుల దగ్గరినుండి సామాన్యుల దాకా చాలామంది 'అయిపోయింది, మహిళలకు మళ్లీ మొండిచెయ్యి చూపించారు' అని సామాజిక మాధ్యమాల్లో విరుచుకుపడ్డారు. ఎన్‌డిఎ ఆశించింది అదే. ఇండియా కూటమితోబాటు మిగిలిన పక్షాలన్నీ దీని మీద మహిళా లోకానికి సంజాయిషీ లేదా వివరణ ఇచ్చుకుంటూ దేశమంతా తిరగాలన్నది ఎన్‌డిఎ పథకం. మహిళా సంఘాలు, ఫెమినిస్టులు మరోసారి నిరాశ చెందడానికి కారణం ఉంది. 30 ఏళ్ళుగా వాళ్ళు ఎంత ప్రయత్నించినా మహిళా రిజర్వేషన్ల వ్యవహారం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నది. సభలో బిల్లు వీగిపోగానే అధికారపక్ష మహిళాసభ్యుల నిరసనతో మొదలై ఎన్‌డిఎ ఇచ్చిన పిలుపుమేరకు శనివారంనాడు దేశమంతటా 'ప్రతిపక్షాలు మహిళా వ్యతిరేకులు' అంటూ ఎన్‌డిఎ పక్షాలు నిరసన మొదలుపెట్టాయి. 'చట్టసభలలో మహిళల ప్రాతినిధ్యం పెంచేందుకు మేం ప్రయత్నిస్తుంటే ప్రతిపక్షాలు వాళ్ళని సభలోకి రాకుండా అడ్డుకుంటున్నాయి' అన్న ప్రచారం పెద్దయెత్తున ఎన్‌డిఎ పక్షాలు మొదలుపెట్టాయి. మీడియాలో అత్యధికులు దీనికి వంతపాడటంలో ఆశ్చర్యమేమీలేదు. కొన్ని తెలుగు పత్రికలు 'నెగ్గని మహిళా కోటా, ఆమెకు మళ్లీ నిరాశే, నారి సారీ' వంటి శీర్షికలు పెట్టి మహిళా రిజర్వేషన్ బిల్లుకు ప్రతిపక్షాలు అడ్డం కొట్టాయన్న అర్థం వచ్చే విధంగా రాసాయి. ఇది విషయాన్ని సరిగా అర్థం చేసుకోకపోవడం అయినా కావచ్చు లేదా ఎన్‌డిఎ ఎజెండాను ముందుకు తీసుకుపోయే క్రమంలో ఉద్దేశపూర్వకంగానే ఇటువంటి శీర్షికలు పెట్టి ఉండవచ్చు. ప్రముఖ విప్లవకవి శివసాగర్ కవిత ఒకటి గుర్తొస్తున్నది. 'ఆకాశంలో సగం నువ్వు, అనంతకోటి నక్షత్రాల్లో సగం నువ్వు, సగం నేను' అంటాడాయన స్త్రీని ఉద్దేశించి. ఆకాశంలో సగం అయితే అయింది గాని స్త్రీ మన చట్టసభల్లో మాత్రం సగం కాదు. గణాంకాలు పరిశీలించినట్లయితే 18వ లోకసభలో మహిళల ప్రాతినిధ్యం 13.6% అంటే 74 మందే మహిళ ఎంపీలు. పార్లమెంటులో అది 15 శాతానికి మించడం లేదు. 147 కోట్ల జనాభా గలిగిన భారతదేశంలో 48% మహిళలు ఉన్నట్టు తాజా గణాంకాలు చెబుతున్నాయి. అదే నిష్పత్తిలో చట్టసభలలో వారికి ప్రాతినిధ్యం లేదు. 2023లో పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదించిన 33 శాతం రిజర్వేషన్లు కాకుండా జనాభా ప్రాతిపదికన వారికి 48 శాతం రిజర్వేషన్ కల్పించి, అది వెంటనే 2029లో జరగబోయే లోకసభ, దానికి ముందు వెనక జరిగే శాసనసభల ఎన్నికల్లో అమల్లోకి తీసుకురావాల్సిన బాధ్యత అన్ని రాజకీయపక్షాలది. ఒబిసిలు, ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీల ప్రాతినిధ్యం విషయంలో ప్రతిపక్షాలు తెస్తున్న ప్రతిపాదనల్ని పట్టింపులకు పోకుండా చర్చించి ఆమోదిస్తేనే ప్రభుత్వపక్షం ఈ అంశంలో నిజాయితీగా వ్యవహరిస్తోందని అనుకోవచ్చు. మహిళా రిజర్వేషన్ల శాతం ఒకసారి నిర్ణయిస్తే నియోజకవర్గాల సంఖ్య పెంచినప్పుడల్లా అదే శాతం వారికి వర్తింపజేయవచ్చు. దీనికి ఇబ్బంది ఏమీ ఉండదు. ఇక డీలిమిటేషన్ విషయంలో దక్షిణాది రాష్ట్రాలు కేరళ, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలు వెలిబుచ్చిన అభిప్రాయాలను సీరియస్‌గా పరిగణనలోకి తీసుకొని దక్షిణాదిపట్ల కేంద్రం వివక్ష చూపుతున్నదన్న అభిప్రాయం ప్రజల్లో పెరగకుండా చూడాలి. ఆంధ్రప్రదేశ్‌లో అధికార, విపక్షాలు రెండూ కేంద్రప్రభుత్వం తెచ్చిన సవరణకు మద్దతుగా నిలిచి మిగిలిన దక్షిణాది రాష్ట్రాల నుండి వేరుపడి విమర్శకు తావిచ్చాయి. మరిన్ని కనుగొనండి లైఫ్ స్టైల్ వార్తాపత్రిక ఇ-పేపర్ సబ్‌స్క్రిప్షన్ తాజా వార్తలు 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది కాబట్టి ఇక లోకసభ స్థానాలు 2026 సెన్సస్ (జనాభా లెక్కల) ప్రకారం జరుగుతాయి. అటువంటప్పుడు ఆంధ్రప్రదేశ్ 5, తెలంగాణ 3, తమిళనాడు 10, కర్ణాటక 2, కేరళ 7, ఒడిశా 4, పశ్చిమ బెంగాల్ 4 సీట్లు ప్రస్తుతం ఉన్నసంఖ్య కంటే తగ్గుతాయని, ఉత్తరప్రదేశ్‌కు, బీహార్‌కు 10, మధ్యప్రదేశ్‌కు 5, రాజస్థాన్‌కు 7 స్థానాలు పెరుగుతాయని బిల్లు వీగిపోయి 24 గంటలైనా గడవకముందే ఎన్‌డిఎ అభిమానులు ప్రచారం మొదలుపెట్టారు. దీనివల్ల బిజెపికే లాభం జరుగుతుందని చంకలు గుద్దుకుంటున్నారు. ఇప్పటికైనా కేంద్రప్రభుత్వం అన్నిపక్షాలను సమావేశపరిచి, వారితో చర్చించి అందరికీ ఆమోదయోగ్యమైన విధంగా నియోజకవర్గాల సంఖ్యను పెంచడం కానీ, వాటి పునర్విభజన జరపడం కానీ చేయకపోతే ముందుముందు దేశ సమగ్రతకు నష్టం జరుగుతుందన్న విషయం బాధ్యతగల రాజకీయ పక్షాలన్నీ గుర్తించాలి.

# రైతు సంక్షేమమే ధ్యేయం

**- ప్రతి గింజనూ మద్దతు ధరతో కొనుగోలు చేస్తాం - ప్రభుత్వ విప్ విజయరమణ రావు**

పెద్దపల్లి,ఏప్రిల్ 21:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముమ్మాటికీ రైతు ప్రభుత్వమని,పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసే బాధ్యత తమదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు హామీ ఇచ్చారు.మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రం మరియు సింగిల్ విండో సెంటర్ ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ దాసరి వేణుతో కలిసి ఆయన ప్రారంభించారు.అనంతర జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బందులకు గురిచేస్తున్నప్పటికీ,రైతుల ప్రయోజనాల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి తాను ఢిల్లీకి వెళ్లి సంబంధిత కేంద్ర మంత్రికి బాయిల్డ్ రైస్ కొనుగోలుపై విన్నవించినట్లు తెలిపారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం ధాన్యం కోత పేరుతో క్వింటాకు 15 నుండి 20 కిలోల వరకు తగ్గించి రైతులను దోపిడీ చేసిందని, కానీ నేడు తమ ప్రభుత్వం ఎక్కడా ఒక్క గింజ కూడా కటింగ్ లేకుండా కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు.రైతులు తమ ధాన్యానికి మద్దతు ధర పొందాలంటే వరి ధాన్యంలో 15 శాతం,మక్కలలో 14 శాతం తేమ వచ్చేలా చూసుకోవాలని




ఆయన సూచించారు.అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా ఉండేందుకు తగినన్ని గన్ని సంచులు,కవర్లు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు.అలాగే మార్కెట్లలో వివిధ రకాల ధాన్యపు ధరల పట్టికలను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే మార్కెట్ కమిటీ మరియు మున్సిపల్ అధికారులతో కలిసి వ్యవసాయ మార్కెట్‌లో తాత్కాలికంగా ఏర్పాటు చేయనున్న కూరగాయల మార్కెట్ స్థలాన్ని పరిశీలించి,తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దాసరి వేణు,డీసీఓ శ్రీమాల,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కూర మల్లారెడ్డి,మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య,డీఎంఓ ప్రవీణ్,మున్సిపల్ కమిషనర్,వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు,రైతులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూం కాలనీల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయం

**- మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య**





పెద్దపల్లి,ఏప్రిల్ 21:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

మున్సిపాలిటీ పరిధిలోని కూనరం రోడ్డులో గల డబుల్ బెడ్‌రూం కాలనీల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తామని మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య స్పష్టం చేశారు.మంగళవారం కాలనీ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ నూగిల్ల మల్లయ్య, వైస్ చైర్ పర్సన్ ముస్కాన్ నాజ్ నాయర్ అలీ, కౌన్సిలర్లు వెన్నం సుజాత, ఈర్ల స్వరూపలను కమిటీ సభ్యులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.అనంతరం కాలనీలో నెలకొన్న డ్రైనేజీ,విద్యుత్, అంతర్గత రోడ్ల సమస్యలను స్థానికులు చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే విజయ రమణారావు మార్గదర్శకత్వంలో ఇప్పటికే చందపల్లి,రాంపల్లి ప్రాంతాల్లోని డబుల్ బెడ్‌రూం ఇళ్ల వద్ద రోడ్లు,మురికి కాలువల నిర్మాణం పూర్తి చేశామని గుర్తు చేశారు.అదే రీతిలో ఇక్కడ కూడా శానిటేషన్ పనులను యుద్ధ ప్రాతిపదికన రెండు రోజుల్లో పూర్తి చేస్తామని,విద్యుత్ స్తంభాలు మరియు వీధి దీపాల ఏర్పాటుకు తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పెండింగ్‌లో ఉన్న అంతర్గత రోడ్ల పనులను కూడా త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు.

పేద ప్రజలు నివసించే కాలనీలో ఇంతటి ఆత్మీయ ఆదరణ లభించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ,కాలనీ వాసులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ ప్రతినిధులు సిరిశెట్టి శ్రీనివాస్,వడ్డే సంపత్,గడ్డం రవి,జీడీ కిరణ్,మిట్టపల్లి శ్రీనివాస్,సాబీర్ పాషా,అజ్మాత్,లక్ష్మణ్, కనకయ్య, శ్రీనివాస్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ పౌరులందరి బాధ్యత

**కలెక్టరేట్ పాలనాధికారి బండి ప్రకాష్ - అవగాహన గోడపత్రిక ఆవిష్కరణ**



పెద్దపల్లి,ఏప్రిల్ 21:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ప్రకృతిని కాపాడుకోవడం ప్రతి పౌరుడి ప్రాథమిక కర్తవ్యమని పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ పాలనాధికారి బండి ప్రకాష్ ఉద్ఘాటించారు.ప్రపంచ ధరిత్రీ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు నేషనల్ గ్రీన్ కోర్ మరియు కాలుష్య నియంత్రణ మండలి సంయుక్తంగా రూపొందించిన ప్రత్యేక గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిని,పచ్చని వాతావరణాన్ని అందించేందుకు సమాజంలోని అన్ని వర్గాలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ముఖ్యంగా చెట్ల పెంపకం,నీటి సంరక్షణ మరియు ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు వంటి అంశాల్లో ప్రతి ఒక్కరూ చైతన్యంతో ముందుకు రావాలని సూచించారు.ఈ గోడపత్రికలను జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు,విద్యాసంస్థలు,గ్రామ పంచాయతీలు మరియు పురపాలక సంఘాల వద్ద ప్రదర్శించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి జి.శారద,విద్యా విషయక పర్యవేక్షణ అధికారి పి.ఎం.షేక్,ఎస్సీ సంక్షేమ అధికారి రవీందర్,ఎస్టీ సంక్షేమ అధికారి,జిల్లా పరీక్షల నిర్వహణ అధికారి శ్రీ హనుమంతు,జి.సి.డి.ఓ కవిత,నేషనల్ గ్రీన్ కోర్ జిల్లా సమన్వయకర్త గూళ్ల అంజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గణాంకాల్లో మాయాజాలం.. నేతకాని బతుకుల్లో అంధకారం

**- గెజిట్‌లో తప్పుడు గణాంకాలపై నేతకాని జిల్లా అధ్యక్షులు గొల్లె రాజకుమార్ ఆగ్రహం**

పెద్దపల్లి,ఏప్రిల్ 21:(ప్రజాకాలం జిల్లా ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్రంలో సుమారు 15 లక్షల జనాభా కలిగిన నేతకాని కులస్థులకు ప్రభుత్వ గెజిట్ గణాంకాల వల్ల తీవ్ర అన్యాయం జరుగుతోందని నేతకాని సంఘం జిల్లా అధ్యక్షులు గొల్లె రాజకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా తమ సామాజిక వర్గం 15 లక్షల మంది ఉన్నప్పటికీ,ప్రభుత్వ రికార్డుల్లో కేవలం ఒక లక్షా 30 వేల మందిగా చూపడం దారుణమన్నారు.గత ప్రభుత్వాల కాలంలో ఎస్సీ జాబితాలో కాలమ్ నంబర్ 22లో తమ జనాభా వివరాలు స్పష్టంగా ఉండేవని,కానీ ప్రస్తుతం గెజిట్‌లో తమ జాతి ఉనికినే కనుమరుగు చేసేలా గణాంకాలను పొందుపరిచారని ఆయన మండిపడ్డారు.తక్షణమే నేతకాని సామాజిక వర్గంపై సమగ్ర సర్వే నిర్వహించి,వాస్తవ జనాభా ప్రాతిపదికన గుర్తింపు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.జనాభా సంఖ్యను తక్కువగా చూపడం వల్ల తమ జాతి బిడ్డలు విద్యా,ఉద్యోగ మరియు రాజకీయ




అవకాశాల్లో తీవ్రంగా వెనుకబడిపోతున్నారని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంలో తక్షణమే జోక్యం చేసుకుని,నేతకాని జాతిని గెజిట్‌లో సముచితంగా చేర్చి న్యాయం చేయాలని కోరారు.

తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించని యెడల,రాష్ట్రవ్యాప్తంగా నిరాహార దీక్షలు మరియు భారీ ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా నాయకులు మంచినీళ్ల బాబునాథ్,దుర్గం జగన్,గోదావరి శ్రీనివాస్,మాదాసు సుధాకర్, దుర్గం కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదంతో వ్యక్తి మృతి

**- భార్య మల్లవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్సై**

వెల్గటూర్, ఏప్రిల్ 21 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్ మండలం రాజక్కపల్లి గ్రామానికి చెందిన కుసనపెల్లి శ్రీను తేదీ 21.04.2024 మంగళవారం రోజున ఉదయం 8 గంటల సమయం లో కూలీ పనికి వెళ్ళటానికి ముందు అన్నం తినటానికి ఇంట్లో కూర్చొని ఫ్యాన్ స్విచ్ ఆన్ చేసిన సమయం లో ప్రమాదవశాత్తు విద్యుత్



ప్రమాదానికి గురి అయి క్రింద పడిపోయినాడు వెంటనే కుటుంబ సభ్యులు గమనించి వెంటనే ప్రభుత్వ అంబులెన్స్ ద్వారా జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే క్రమం లో మార్గం మధ్యలో చనిపోయాడు అని మృతుడి భార్య కుసనపెల్లి మల్లవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు వెల్గటూర్ ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్ తెలిపారు.

# ఘనంగా డాక్టర్ రఘు జన్మదిన వేడుకలు

**- విజయవంతమైన స్వచ్ఛంద రక్తదాన శిబిరం**

**- ప్రభుత్వాసుపత్రిలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ**

**- అభాగ్యులకు బిర్యానీ ప్యాకెట్ల వితరణ**



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఏప్రిల్ 21 (ప్రజా కలం)

నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఆయన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఆయన జన్మదినం సందర్భంగా పట్టణంలోని రాద్యా బ్లడ్ బ్యాంక్ లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పలువురు యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అందులో పాల్గొని రక్తదానం చేశారు. అదేవిధంగా పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అక్కడ చికిత్స పొందుతున్న వారికి పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. ఫ్రెండ్స్ వెల్ఫేర్ సొసైటీతో కలిసి పలువురు అభాగ్యులకు బిర్యానీ పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలోని కార్యాలయంలో కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ చెట్లపల్లి మీనా సుఖేందర్ గౌడ్, నాయకులు నల్ల వెంకటేష్, చెట్లపల్లి దేవేందర్ గౌడ్, కాస రాజన్న, రమేషన్న, యువ నాయకులు సోమిడి ప్రశాంత్, మారంపల్లి రోషన్, బొండెల మినాంక్, జంగం మున్నా, పొట్ట ఆదర్శ్, దిలారి లక్ష్మీ నరసింహ, హర్ష రాజ్, కల్లెడ జీవన్, బాద రాజు, మణి సాకేత్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలిగా అస్మా నజ్జు

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఏప్రిల్ 21 (ప్రజా కలం)

కోరుట్ల మున్సిపల్ కో ఆప్షన్ సభ్యురాలిగా అస్మా నజ్జు ఎన్నికయ్యారు. ఈ మేరకు మంగళవారం జరిగిన ఎన్నికల్లో 15 వార్డుకు చెందిన అస్మా నజ్జు ఎన్నికయ్యారు. మున్సిపాలిటీ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన ఎన్నికల్లో నజ్జు ఎన్నికైనట్లు ప్రకటించారు. కాగా తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ



ఇంచార్జ్ జువ్వాడి నరసింగరావు, కృష్ణా రావు, శేఖర్ రావు లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ తోపాటు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లకు, మున్సిపల్ కౌన్సిలర్లకు ఆస్మా నజ్జు కృతజ్ఞతలు తెలిపారు. కాగా కో ఆప్షన్ సభ్యురాలుగా ఎన్నికైన నజ్జుకు పలువురు ప్రముఖులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభా ప్రదర్శన

పెద్దపల్లి,ఏప్రిల్ 21:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

సంక్షేమ వారం కార్యక్రమాల్లో భాగంగా పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం టాలెంట్ టెస్ట్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు,మోడల్ స్కూల్స్,బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ గురుకులాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ సందర్భంగా వ్యాసరచన,ప్రసంగం,క్విజ్, నాటికలు,నృత్యం,గానం వంటి విభిన్న సాంస్కృతిక,మేధోపరమైన కార్యక్రమాలు నిర్వహించారు.విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ డి.వేణు పరిశీలించి,విద్యార్థుల ప్రతిభను అభినందించారు.విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు.విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం,సృజనాత్మకత,నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఈ కార్యక్రమాలు దోహదపడుతున్నాయని అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిపాలన అధికారి బి.ప్రకాష్,జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద,ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్,మైనారిటీ సంక్షేమ అధికారి పి.నరేష్ కుమార్ నాయుడు, జిసిడిఓ అధికారి కవిత,సంబంధిత శాఖల అధికారులు,ఉపాధ్యాయులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 25న జాబ్ మేళా నిర్వహణ

**- జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు**



పెద్దపల్లి,ఏప్రిల్ 21:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) జల్లా లోని నిరుద్యోగ యువకులకు మెడ్ ప్లస్ కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు ఏప్రిల్ 25న రూమ్ నెంబర్ 233 నూతన కలెక్టర్ భవన సముదాయంలో గల జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.మెడ్ ప్లస్ కంపెనీలో 40 ఫార్మాసిస్టు,50 ఆడిట్ అసిస్టెంట్,201 సెక్యూరిటీ గార్డు పోస్ట్ లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు.ఆసక్తి ఉన్నవారు ఏప్రిల్ 25న ఉదయం 11గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో రూమ్ నెంబర్ 233 నూతన కలెక్టర్ భవన సముదాయంలో,పెద్దకాల్వల పెద్దపల్లి మొదటి అంతస్థులో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని,మరిన్ని వివరాలకు 8985336947,8121262441 ఫోన్ నెంబర్ లో నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు ఆ ప్రకటనలో తెలిపారు.

## హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**హిందూ కమిటీ సభ్యులు - సిఐ ప్రసాద్ కు ఆహ్వాన పత్రిక అందజేత**

నందిగామ ఏప్రిల్ 21 (ప్రజా కలం):ప్రతినిధి

నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏప్రిల్ 25 వ తేదీన జరగనున్న హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హిందూ కమిటీ నిర్వాహకులు కృషి




చేస్తున్నారు. ఈ సందర్భంగా నందిగామ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్‌ను కలిసి కార్యక్రమానికి ఆహ్వానిస్తూ పత్రిక అందజేశారు.హిందూ సమ్మేళన కార్యక్రమన్ని విజయోత్సవంగా నిర్వహించేందుకు స్థానిక రాజకీయ నాయకులు,మరియు కార్యకర్తలు గ్రామస్తులు కలిసి సన్నాహాలు వేగవంతం చేశారు.ఈ కార్యక్రమానికి భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. శాంతియుతంగా ఈ కార్యక్రమన్ని నిర్వహించేందుకు పోలీస్ శాఖ అధికారులు సహకారం అందించాలని సిఐ ప్రసాద్‌ను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అపరమేధావి డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తికి ఖమ్మం జిల్లా సిపిఐ నాయకులచే ఘనంగా సన్మానం



ఏప్రిల్ 21( ప్రజా కలం న్యూస్ ) నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన అపరమేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తికి ఖమ్మం పట్టణంలోని అల్లీపురం క్రాస్ రోడ్ లో గల సిపిఐ కార్యాలయంలో ఖమ్మం జిల్లా సిపిఐ నాయకులచే శాలువాతో ఘనంగా సన్మానం జరిగింది. గుగ్గిళ్ళ దివ్యమూర్తి యొక్క ప్రతిభను గుర్తించి, సమాజానికి అతను చేస్తున్న సేవలు గుర్తించి ఈ సన్మానం చేసినట్లు సిపిఐ నాయకులు తెలియజేశారు. ఈ సందర్భంగా గుగ్గిళ్ళ దివ్యమూర్తి మాట్లాడుతూ తనకు ఈ సన్మానం జరగడం సంతోషంగా ఉందని ఇప్పటివరకు 139 వేదికల మీద సన్మానం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పగడాల మల్లేష్, ప్రముఖ సామాజికవేత్త బూర సైదారావు గౌడ్, కొండా లక్ష్మీనారాయణ గౌడ్, వరద నరసింహారావు, మలకొండయ్య, పోతురాజు వెంకన్న, జొన్నలగడ్డ వెంకన్న, లక్క వీరయ్య, ఇతర సిపిఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లాలో ప్రజా ఆరోగ్య స్పెషల్ ఇమ్యునైజేషన్ డ్రైవ్‌కు సన్నాహాలు

**-గర్భిణీలు, చిన్నారులకు టీకాలపై ప్రత్యేక శిక్షణ**

**-మూడు దశల్లో వ్యాక్సినేషన్ నిర్వహణ**

ఏప్రిల్ 21 ప్రజాకలం ప్రతినిధి: (వరంగల్) జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం మీటింగ్ హాల్లో నేడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు అధ్యక్షతన సూపర్వైజర్లు, సంబంధిత సిబ్బందికి స్పెషల్ ఇమ్యునైజేషన్ డ్రైవ్‌పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలకు ఇచ్చే వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం విజయవంతం కావడం ద్వారా మాతా--శిశు ఆరోగ్య రక్షణ సాధ్యమవుతుందని తెలిపారు. రొటీన్ ఇమ్యునైజేషన్‌లో టీకాలు మిస్సైన చిన్నారులను గుర్తించి వారికి తప్పనిసరిగా టీకాలు ఇవ్వాలని, ఇందుకోసం సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సిబ్బందికి సూచించారు. ప్రతి అర్హత కలిగిన శిశువు, గర్భిణీ స్త్రీలకు టీకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రత్యేక ఇమ్యునైజేషన్ డ్రైవ్ మూడు దశల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి దశ ఏప్రిల్ 27 నుంచి మే 4 వరకు, రెండో దశ జూలై 20 నుంచి 27 వరకు, మూడో దశ అక్టోబర్ 12 నుంచి 19 వరకు నిర్వహిస్తామని పేర్కొన్నారు. టీకాల నిల్వ నిర్వహణకు సంబంధించిన ఈవిన్ మొబైల్ యాప్‌పై, అలాగే గర్భిణీలు, చిన్నారుల టీకా వివరాల నమోదు కోసం రూపొందించిన యు-విన్ పోర్టల్‌పై సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఇకపై టీకాలు తీసుకున్న ప్రతి చిన్నారి వివరాలు యు-విన్‌లో నమోదు చేయాలని సూచించారు.డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ ముందస్తు ప్రణాళికతో నిర్ణీత తేదీల్లో టీకాలు పూర్తి చేయాలని సూచించారు. ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఇఫ్తీకర్ అహ్మద్ సంక్రమిత, అసంక్రమిత వ్యాధుల నిర్ధారణ పరీక్షలు నిర్వహించి బాధితులకు సమయానికి చికిత్స అందించాలని కోరారు.మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ గర్భిణీల నమోదు పెంచి, ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, మాతా--శిశు మరణాలను తగ్గించాలని, అవసరంలేని సిజేరియన్ ఆపరేషన్లను నివారించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఇన్‌చార్జ్ డిపిహెచ్ఎన్ఓ మనోజ్, సూపర్వైజర్లు, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యానికి బానిసైన తండ్రి.. ప్రాణాలు తీసిన కొడుకు

**పెద్దపల్లి ఈద్గా కాలనీలో విషాదం - వివరాలు వెల్లడించిన సీఐ ప్రవీణ్ కుమార్**

పెద్దపల్లి,ఏప్రిల్ 21:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పెద్దపల్లి పట్టణంలోని ఈద్గా కాలనీలో సోమవారం రాత్రి ఒక విషాదకర సంఘటన చోటుచేసుకుంది.మద్యం వ్యసనానికి బానిసై,డబ్బుల కోసం కుటుంబ సభ్యులను వేధిస్తున్న తండ్రిని కుమారుడే ఇటుకతో కొట్టి చంపిన ఘటన స్థానికంగా కలకలం రేపింది.పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్ మీడియాకు వెల్లడించిన వివరాల ప్రకారం..ఈద్గా కాలనీకి చెందిన సయ్యద్ జాబేర్(45)లారీ క్లీనర్‌గా పనిచేస్తుండేవాడు.అతనికి ఇద్దరు భార్యలు.మొదటి భార్యకు విడాకులు ఇచ్చి,ఆమె సోదరినే రెండో వివాహం చేసుకున్నాడు.వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నారు.మొదటి భార్య కుమారుడు,రెండో భార్య పిల్లలు అందరూ కలిసి ఒకే ఇంట్లో నివసిస్తున్నారు.పిల్లలు హోటళ్లలో పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు.అయితే,జాబేర్ గత కొంతకాలంగా మద్యానికి బానిసై పనికి వెళ్లడం మానేశాడు.పిల్లలు కష్టపడి సంపాదించిన డబ్బులను కూడా మద్యం కోసం అడుగుతూ నిత్యం వారిని శారీరకంగా,మానసికగా వేధించేవాడు. ఈ క్రమంలో సోమవారం రాత్రి డబ్బుల విషయంలో ఇంట్లో తీవ్రస్థాయిలో ఘర్షణ జరిగింది.గొడవ ముదరడంతో



ఆగ్రహానికి లోనైన కుమారుడు సయ్యద్ అజీజ్ (19)ఇంటి వద్ద ఉన్న ఇటుకతో తండ్రి తలపై బలంగా కొట్టాడు.ఈ దాడిలో తీవ్ర రక్తస్రావమై జాబేర్ అక్కడికక్కడే మృతి చెందాడు.సమాచారం అందుకున్న సీఐ ప్రవీణ్ కుమార్,ఎస్సై లక్ష్మణ్ రావు సిబ్బందితో కలిసి మంగళవారం ఉదయం ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.నిందితుడైన కుమారుడు సయ్యద్ అజీజ్ ను అదుపులోకి తీసుకున్నామని,మృతుని సోదరుడు సయ్యద్ సలీం చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

# సాగుకు భరోసా పట్టణానికి ఆహ్లాదం

**రూ.12 కోట్లతో ఊర చెరువుకు కొత్త కళ - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు**




సుల్తానాబాద్,ఏప్రిల్ 21:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

సుల్తానాబాద్ పట్టణాన్ని ఒక సుందరమైన పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా తాను కంకణం కట్టుకున్నానని,ఆ దిశగానే నిధుల సమీకరణతో అభివృద్ధి పనులు చేపడుతున్నానని పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు స్పష్టం చేశారు. మంగళవారం సుల్తానాబాద్ పట్టణంలోని ఊర చెరువు వద్ద రూ.12 కోట్ల వ్యయంతో చేపట్టనున్న మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనులకు ఆయన అధికారికంగా శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు,వివిధ శాఖల అధికారులతో కలిసి ఆయన భూమి పూజ నిర్వహించి మాట్లాడారు.చెరువు అభివృద్ధి పనుల వల్ల పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల పంట పొలాలకు ఆయకట్టు స్థిరీకరణ పెరుగుతుందని,అలాగే కట్ట వెడల్పు వల్ల రవాణా సౌకర్యం మరింత మెరుగుపడుతుందని ఎమ్మెల్యే వివరించారు.ప్రజల ఆహ్లాదం కోసం టూరిజం శాఖ ద్వారా మరో రూ.2 కోట్ల నిధులను మంజూరు చేయించనున్నట్లు ఆయన వెల్లడించారు.ఇప్పటికే పట్టణ ప్రధాన రోడ్లను సీసీ రోడ్లుగా మార్చామని, పూసాల రోడ్డు తరహాలోనే అంబేద్కర్ చౌరస్తా నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు ఆధునీకరించి,సెంట్రల్ లైటింగ్‌ను త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు. పట్టణంలో తాగునీటి సమస్య లేకుండా అమృత్ 2.0 పథకం పనులు వేగంగా సాగుతున్నాయని,త్వరలోనే మున్సిపాలిటీ,ఆర్అండ్ బి గెస్ట్ హౌస్ లకు కొత్త భవనాలు నిర్మిస్తామని ఆయన హామీ ఇచ్చారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించిందని విమర్శిస్తూ.. ప్రజల్లో ప్రశ్నించే తత్వం పెరగాలని ఎమ్మెల్యే విజయరమణ రావు పిలుపునిచ్చారు. తాను పెరిగిన సుల్తానాబాద్ పట్టణంపై తనకు మమకారం ఉందని,అందుకే ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని వాటిని కూడా కార్యరూపంలోకి తెస్తున్నానని తెలిపారు.వచ్చే ఎన్నికల నాటికి అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేసి,ప్రజలను ఓట్లు అడుగుతానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్,మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, ప్రజాప్రతినిధులు,అధికారులు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## కోలూర్ చెరువు పర్యాటక కళగా వెలుగొందుతోంది

తానూర్, ఏప్రిల్ 21(ప్రజా కలం): మండలంలోని కోలూర్ చెరువు ఇటీవల ప్రకృతి సోయగాలతో కళకళలాడుతూ ప్రముఖ పర్యాటక కేంద్రంగా అవతరించింది. ఇంతకుముందెన్నడూ కనిపించని విధంగా వందల సంఖ్యలో అరుదైన, వలస పక్షులు చెరువును ఆశ్రయించడం విశేషంగా మారింది. తెల్లవారుజామున నుంచే పక్షుల కిలకిలరావాలతో చెరువు పరిసరాలు మారుమోగుతుండగా, ఈ దృశ్యం సందర్శకులను మంత్రముగ్ధులను చేస్తోంది. ప్రతి ఏడాది శీతాకాలంలో కొన్ని వలస పక్షులు ఇక్కడికి వస్తుండగా, ఈసారి వాటి సంఖ్య గణనీయంగా పెరగడం స్థానికులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. వివిధ రంగుల్లో మెరిసే పక్షులు నీటి మీద తేలియాడుతూ ఆహారం కోసం గాలించడం, గుంపులుగా ఎగురుతూ చేసే విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ప్రకృతి ప్రేమికులు, ఫోటోగ్రాఫర్లు, పర్యాటకులు ఈ అద్భుత దృశ్యాలను ఆస్వాదించేందుకు భారీగా తరలివస్తున్నారు. ఈ పక్షుల రాకతో కోలూర్ చెరువు పరిసర ప్రాంతాలకు సరికొత్త గుర్తింపు లభిస్తోంది. స్థానిక యువత, విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచుకుంటున్నారు. చెరువు పరిసరాల్లో పరిశుభ్రతను కాపాడడం, పక్షులకు హాని కలగకుండా చూడడం వంటి



చర్యలపై గ్రామస్థులు చైతన్యంతో ముందుకొస్తున్నారు. అయితే పర్యాటకుల రాక పెరుగుతున్న నేపథ్యంలో సరైన మౌలిక వసతుల కొరత కనిపిస్తోంది. రహదారి సౌకర్యాలు, పార్కింగ్ స్థలాలు, తాగునీటి సదుపాయం, విశ్రాంతి కేంద్రాలు వంటి అంశాల్లో అభివృద్ధి అవసరం ఉందని సందర్శకులు సూచిస్తున్నారు. స్థానిక అధికారులు ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తే మరింత మంది సందర్శకులు ఆకర్షితులవుతారని అభిప్రాయపడుతున్నారు.మొత్తంగా కోలూర్ చెరువు సహజ సౌందర్యంతో పాటు అరుదైన పక్షుల సందడితో పర్యాటక కళగా వెలుగొందుతూ, ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపును తీసుకువస్తోంది. భవిష్యత్తులో సరైన సంరక్షణ, అభివృద్ధి చర్యలు చేపడితే ఇది రాష్ట్ర స్థాయి పర్యాటక ఆకర్షణగా ఎదగడం ఖాయం.

## గ్రామ ఉప సర్పంచ్ వ్యాఖ్యలపై విలేకరుల ఆగ్రహం

గొల్లపల్లి, ఏప్రిల్ 21 ప్రజా కలం ప్రతినిధి

గొల్లపల్లి మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ సోషల్ మీడియాలో చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. ఇటీవల జరిగిన మండల ఉపసర్పంచ్ ఫోరం అధ్యక్ష ఎన్నికల సందర్భంలో చోటుచేసుకున్న పరిణామాలను ప్రస్తావిస్తూ, “ఏది చెప్తే అది రాస్తారా?” అంటూ మండలంలోని ఓ గ్రామ ఉప సర్పంచ్ పత్రికా విలేకరులను ఉద్దేశించి చేసిన సోషల్ మీడియా లో చేసిన పోస్టుపై జర్నలిస్టులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విలేకరులు మాట్లాడుతూ, సమాజానికి నిజాలు తెలియజేయడం తమ బాధ్యత అని, ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా వాస్తవాలను ప్రజలకు చేరవేస్తామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో మీడియా కీలక పాత్ర పోషించటంతో నాల్గవ స్థంభమని,మీడియా గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదని అన్నారు.ఈ వ్యాఖ్యలు జర్నలిస్టుల గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని వారు అభిప్రాయపడ్డారు. సంబంధిత ఉపసర్పంచ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, చీఫ్ ఎలెక్టోరల్ కార్యాలయ అధికారులు



నిర్మల్,ఏప్రిల్ 21(ప్రజా కలం జిల్లా ప్రతినిధి): కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాం కేంద్రాన్ని మంగళవారం, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, చీఫ్ ఎలెక్టోరల్ కార్యాలయ ఈవీఎం రాష్ట్ర నోడల్ అధికారి బి. హరిసింగ్ లు తనిఖీ చేశారు, ఈ సందర్భంగా అన్ని రిజిస్టర్లను, సీసీ కెమెరాల పనితీరు పరిశీలించారు, పోలీసు సిబ్బంది నిరంతరం మెరుగైన భద్రతను నిర్వహించాలని తెలిపారు, ఎల్లప్పుడు అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు,

ఈవీఎం గోదాం తనిఖీలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అధికారులు సర్ఫరాజ్, రాజశ్రీ, బిజెపి, టీడీపీ, ఆమ్ ఆద్మీ, ఎంఐఎం పార్టీల ప్రతినిధులు కోరిపల్లి శ్రవణ్ రెడ్డి, సిరికొండ రమేష్, హైదర్, మజార్, ముజాయిద్ అలీ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తానూర్ ఎస్టీ లమాడ మండల నూతన కార్యవర్గం ఏకగ్రీవం



తానూర్,ఏప్రిల్ 21(ప్రజా కలం): నిర్మల్ జిల్లా, తానూర్ మండల ఎస్టీ లమాడ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది, జిల్లా అధ్యక్షుడు రాథోడ్ రామారావు, నాయకులు జాదవ్ దిలీప్ నాయక్, ధన్‌రాజ్ సమక్షంలో ఈ ఎన్నికలు జరిగాయి, అధ్యక్షుడిగా రాథోడ్ సంతోష్, ఉపాధ్యక్షుడిగా జాదవ్ సుభాష్, ప్రధాన కార్యదర్శిగా జాదవ్ జ్ఞానేశ్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పవార్ మాణిక్, యూత్ ప్రెసిడెంట్ రాథోడ్ అశోక్, సోషల్ మీడియా ఇంచార్జ్ రాథోడ్ ఉదయ్ కుమార్, మరియు 16 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు, గిరిజన హక్కుల కోసం ఐక్యంగా పనిచేయాలని రాథోడ్ రామారావు పిలుపునిచ్చారు.

## స్పిన్నింగ్ మిల్లులో బాలికపై అఘాయిత్యం

**ఒడిస్సా కార్మికుడిపై పోక్సో కేసు**

నాదెండ్ల : నాదెండ్ల మండలం గణపవరంలోని ఒక స్పిన్నింగ్ మిల్లులో దారుణ ఘటన వెలుగుచూసింది. మిల్లులో పనిచేస్తున్న ఒడిస్సా రాష్ట్రానికి చెందిన ప్రసాద్ దాస్ పంతులు (36) అనే కార్మికుడు, తోటి కార్మికుల కుమార్తె అయిన మైనర్ బాలికపై అత్యాచారానికి ఒడిగట్టాడు. ఆదివారం సాయంత్రం బాలికకు మాయమాటలు చెప్పి తన గదికి తీసుకెళ్లిన నిందితుడు, అక్కడ అఘాయిత్యానికి పాల్పడ్డాడు.బాధిత బాలిక విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలపడంతో ఆగ్రహించిన తోటి కార్మికులు నిందితుడికి దేహశుద్ధి చేసి, ఒంటిపై వాతలు పెట్టారు. సమాచారం అందుకున్న నాదెండ్ల పోలీసులు నిందితుడిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటే ఊరుకోం

**- నిర్మల్‌లో పాఠశాల మూసివేతపై టీఎస్‌టిపి ఆగ్రహం**

**- వారం రోజుల్లోగా పాఠశాల తెరవకపోతే నిరవధిక నిరాహార దీక్ష: జిల్లా విద్యాశాఖ అధికారికి నోటీసు**

నిర్మల్, ఏప్రిల్ 21(ప్రజా కలం జిల్లా ప్రతినిధి): జిల్లా కేంద్రంలోని పంజెషా ఉర్దూ ప్రాథమిక పాఠశాలను అకారణంగా మూసివేసి, 20 మంది విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన మాజీ నిర్మల్ అర్బన్ ఎంఈఓపై కఠిన చర్యలు తీసుకోవాలని టీఎస్‌టిపి, మేవా సంఘాలు డిమాండ్ చేశాయి, ఈ మేరకు మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారికి నిరవధిక నిరాహార దీక్షకు సంబంధించిన నోటీసును అందజేశారు,

**జరిగిన అన్యాయమిదే..**

పంజెషా ఉర్దూ పాఠశాలలో 20 మంది విద్యార్థులు విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు. అయితే, ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండానే ఆ పాఠశాలను రాత్రికి రాత్రే మూసివేసి, విద్యార్థులను ‘డ్రాప్ అవుట్స్’గా చూపడంపై ఉపాధ్యాయ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. విద్యా సంవత్సరం పూర్తి కావస్తున్న తరుణంలో పాఠశాలను పునఃప్రారంభించకపోవడం అధికారుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని సంఘం నాయకులు మండిపడ్డారు.

**చీడపురుగుల వంటి అధికారులు:**

ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షబ్బీర్ అలీ, డాక్టర్ సాజిద్ మాట్లాడుతూ.. “విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే ఇలాంటి అధికారులు విద్యా వ్యవస్థకు చీడపురుగుల వంటివారు. వీరిని ఏరిపారేయాలి” అని ఘాటుగా విమర్శించారు. గతంలో ఈ సమస్యపై జిల్లా విద్యాశాఖ అధికారికి, వరంగల్ ఆర్జేడీకి పలుమార్లు ఫిర్యాదు చేసినా, ఏమాత్రం స్పందించకుండా తాత్సారం చేయడంపై వారు అసహనం వ్యక్తం చేశారు.

**నిరవధిక నిరాహార దీక్షకు సిద్ధం:..**

తమ సమస్యను పరిష్కరించాలని కోరుతూ విద్యాశాఖ అధికారులకు నిరవధిక నిరాహార దీక్ష నోటీసును అందించినట్లు వారు తెలిపారు. వారం రోజుల్లోగా మూసివేసిన పాఠశాలను పునఃప్రారంభించాలని, బాధ్యులైన మాజీ మండల విద్యాధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.




ఈ గడువులోగా చర్యలు తీసుకోకపోతే, స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరవధిక నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ప్రవీణ్ కుమార్, మక్సుద్ అహ్మద్, ఆసిఫ్, ఫాజిల్, అలీముద్దీన్, మాజిద్ మోహి ఉద్దీన్, మజహార్ హుస్సేన్, ఆదిల్ తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్ -2026 లో

# షైన్ ప్రభంజనం..


M. Prashanthi
(App. No. 260310378274)
95.23


M. Deekshitha
(App. No. 260310461749)
95.22


Rupa Sri Lakshmi
(App. No. 260310231876)
94.51


R. Sourab Varma
(App. No. 260310210843)
94.23

హనుమకొండ ఏప్రిల్ 21 ప్రజా కలం ప్రతినిధి

జేఈఈ మెయిన్స్-2026 ఫలితాలలో 95.23,95.22 పర్సెంటైల్స్ సాధించి కార్పోరేట్ విద్యాసంస్థలకు సమానంగా ఫలితాలు అందజేయడం జరిగిందని షైన్ విద్యాసంస్థల ఛైర్మన్ మూగుల కుమార్ యాదవ్,డైరెక్టర్లు మూగుల రమ,ఆరూరి కవిత, మూగుల రమేష్ తెలియజేశారు. సోమవారం విడుదల చేసిన జేఈఈ మెయిన్స్-2026 ఫలితాలలో షైన్ జూనియర్ కళాశాల జాతీయ స్థాయి ఫలితాలు సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. షైన్ విద్యాసంస్థలు మొదటి నుండి జేఈఈ మేయిన్స్,అడ్వాన్స్ మరియు నీట్ లో అత్యుత్తమమైనటువంటి శిక్షణను వరంగల్లో అందించడం జరుగుతుందని వారు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులను సైతం చక్కటి అకాడమిక్ ప్రోగ్రామింగ్,ప్రణాళికల ద్వారా అద్భుతమైన ఆణిముత్యాలుగా తయారుచేసి జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో పర్సెంటైల్ సాధించిన ఎమ్.ప్రశాంతి-95.23(260310378274), ఎమ్. దీక్షిత -95.22,(260310461749),రూప శ్రీలక్ష్మి-94.51, (260310231876), ఆర్. సౌరభ్ వర్మ - 94.23 (260310210843), కె.అభిలాష్ -92.38, (260310551812),వి.మాధురి-92.11, (260310590178), జి.సిద్ధు -92.09 (260310265638),కె.నిశాంత్-91.44 (260310495024) విద్యార్థులను అభినందించడం జరిగింది. వీరితో పాటుగా 28 మంది విద్యార్థులు 85.0 పర్సెంటైల్ పైగా ఫలితాలు సాధించారని ఛైర్మన్ మూగుల కుమార్ యాదవ్ తెలిపారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులతో నిరంతర పర్యవేక్షణ మరియు మోటివేషన్తో మామూలు విద్యార్థులను కూడా మెరికలు తిరిగిన విద్యార్థులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని,ప్రతి విద్యార్థిపైన వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవడం వలనే ఈ విజయాలు సాధించారని,ఈ విజయాలకు తోడ్పడిన మా కళాశాల ప్రిన్సిపాల్,అధ్యాపక బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమశీలో షైన్ విద్యాసంస్థల డైరెక్టర్ IIT కో-ఆర్డినేటర్ మూగుల రమేష్ యాదవ్,కళాశాలల ప్రిన్సిపల్స్ మారబోయిన రాజు గౌడ్,శ్రీనివాస్,ప్రశాంత్,అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వరంగల్‌లో విషాదకర రోడ్డు ప్రమాదం

**- మెడికో పీజీ విద్యార్థి ప్రణయ్‌కు తీవ్ర గాయాలు**

**- రెండు చేతులు విరిగి, తలకు దెబ్బలు**

ఏప్రిల్ 21 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్ /వర్ధన్నపేట)వరంగల్ నగరంలోని ఓల్డ్ సెంట్రల్ జైలు సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో 25 సంవత్సరాల మెడికో పీజీ విద్యార్థి ప్రణయ్ తీవ్రంగా గాయపడ్డాడు. వివరాల ప్రకారం, స్కూటీపై వెళ్తున్న ప్రణయ్‌ను డబ్ల్యూజీఎంసీ వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ప్రణయ్‌కు రెండు చేతుల మణికట్టు ప్రాంతంలో విరుగుడు గాయాలు కాగా, తలకు గాయమై ముక్కు, చెవుల నుంచి రక్తస్రావం జరిగింది. స్థానికులు వెంటనే అప్రమత్తమై అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఈఎంటీ కె.నాగరాజు, పైలట్ సాంబయ్యలు గాయపడిన ప్రణయ్‌ను వెంటనే



ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయనకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## ప్రజల భాగస్వామ్యంతో 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' విజయవంతం

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

నిర్మల్,ఏప్రిల్ 21(ప్రజా కలం): నిర్మల్ జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాలు ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు,మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, 99 రోజుల ప్రత్యేక ప్రణాళిక కార్యక్రమం జిల్లాలో సమర్థవంతంగా అమలవుతోందన్నారు. వివిధ శాఖల అధికారులు తమ తమ విభాగాల పరిధిలో చేపట్టిన పనుల వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారని చెప్పారు,గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పంచాయతీ, మున్సిపల్ శాఖల ఆధ్వర్యంలో విస్తృతంగా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించామని, ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని తెలిపారు, వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు వైద్య సేవలు అందించామన్నారు,రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు నిర్వహించిన 'అరైవ్ అలైవ్' వారోత్సవాలు కూడా విజయవంతంగా సాగాయని పేర్కొన్నారు, నిర్దేశిత ప్రణాళిక ప్రకారం అన్ని కార్యక్రమాలను



సమయానికి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు,ఇప్పటివరకు నిర్వహించిన అన్ని కార్యక్రమాల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు భారీగా పాల్గొనడం సంతోషకరమని, రానున్న రోజుల్లో కూడా ఇదే ఉత్సాహంతో 99 రోజుల ప్రత్యేక ప్రణాళికను విజయవంతంగా పూర్తి చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు,ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.వెంకటేశ్వర్లు, డిపిఆర్ఓ విష్ణు వర్ధన్, డీపీఓ శ్రీనివాస్, ఆర్టీఓ దుర్గాప్రసాద్, వైద్య శాఖ అధికారి సౌమ్య, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టాన్ని రక్షించాలి

**- విబిజి రాంజీ బిల్లును రద్దు చేయాలి**

**- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు యర్రా శ్రీనివాసరావు**



పాలేరు ఏప్రిల్ 21( ప్రజా కలం న్యూస్ )

కూసుమంచి మండల కేంద్రంలోని సోమవారం కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి, దాని స్థానంలో వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ గ్రామీణ్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ (వి బి జి రాంజీ) బిల్లును ప్రవేశపెట్టడం వల్ల గ్రామీణ పేదలు, వ్యవసాయ కార్మికులు, మహిళలు భారీ నష్టానికి గురవుతున్నారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు యర్రా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని బలోపేతం చేసి, ప్రజల హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని పద్మా రెడ్డి భవనం నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు వ్యవసాయ కార్మికులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా చేపట్టి, ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్రం తీసుకువస్తున్న వి బి జి రాంజీ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ, కొత్త బిల్లు ద్వారా కేంద్రం తన బాధ్యతల నుండి వైదొలుగుతూ, రాష్ట్ర ప్రభుత్వాలకు నిధుల భారాన్ని పెంచుతుందని, ఇది ఉపాధి హామీ పథకాన్ని క్రమేపీ నిర్వీర్యం చేసే ప్రయత్నమని ఆరోపించారు. గతంలో ఉన్నట్లు మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, కేంద్ర బడ్జెట్లో కనీసం 3 లక్షల కోట్ల రూపాయలు కేటాయించి, సంవత్సరానికి 200 రోజుల పని, రోజుకు కనీసం 800 రూపాయల కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12,000 ఇస్తామని చేసిన వాగ్దానం ఇప్పటికీ అమలు కావడం లేదని, వృద్ధులు, వితంతువులు, వికలాంగుల పింఛన్లు అంతవరకు పెంచలేదని విమర్శించారు. మహిళలకు రూ.2,500 పథకం అమలు చేస్తామని కేంద్రం చెప్పినా అది ఇప్పటి వరకు అమలు కాలేదని తీవ్రంగా అసమ్మతి వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 120 రోజుల పని, రోజుకు రూ.400 కూలి ఇస్తామని చేసిన వాగ్దానాలు కూడా ఇప్పటికీ అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ కరువు పనుల బిల్లులు జనవరి నుంచి ఇప్పటి వరకు మూడు నెలలు దాటినా కూలీలకు డబ్బులు మంజూరు కాకపోవడం వల్ల పేద ప్రజలు ఆర్థిక ఇబ్బందులతో, అర్ధాకలితో జీవిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ధర్నా అనంతరం ఉపాధి హామీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంపీడీవోకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు తోటకూరి రాజశేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి చిత్తూరు వెంకన్న, మండల ఉపాధ్యక్షుడు శీలం గురుమూర్తి, నాయకులు రెడ్డిమల్ల వెంకటయ్య, కందుల బాబు, జువ్వాజి శీను, కర్ణబాబు, కాస్తాల వీరబాబు, ఎర్రబోయిన వీరస్వామి, గుగలోత్ నాగేశ్వరరావు, ఎస్ కే బాబు, హరిలాల్, రూప్లా నాయక్, కృష్ణంరాజు, జయరాజు, వీరస్వామి, అబ్బులు, ఇరుగు వెంకన్న తదితరులు పాల్గొన్నారు. రైతు సంఘం డివిజన్ అధ్యక్షుడు బిక్కసాని గంగాధర్తో పాటు ఉడుగు వెంకన్న, సీతారామయ్య, వెన్ను ఉపేందర్, పుష్పమ్మ, వెంకటమ్మ, ఉప్పమ్మ, లక్ష్మి, ఉపేంద్ర తదితర నాయకులు ఈ ఉద్యమానికి మద్దతు ప్రకటించారు.

## వర్ధన్నపేట బీజేపీ మండల అధ్యక్షునిగా అడుపరాజు నియామకం

**- నియామక పత్రం అందించిన జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**

**- పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని హామీ**

**- మండల బిజెపి నూతన అధ్యక్షులు అడుపరాజు**





ఏప్రిల్ 21 ప్రజాకలం ప్రతినిధి: (వరంగల్ / వర్ధన్నపేట)భారతీయ జనతా పార్టీ వర్ధన్నపేట మండల నూతన అధ్యక్షుడిగా ఇల్లంద గ్రామానికి చెందిన అడుప రాజు నియామకమయ్యారు. ఈ మేరకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవి అధికారిక ప్రకటన విడుదల చేసి, నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం అడుప రాజును శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అడుప రాజు మాట్లాడుతూ తనపై విశ్వాసంతో ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర పార్టీ నాయకత్వానికి, జిల్లా అధ్యక్షుడు గంట రవికి కృతజ్ఞతలు తెలిపారు. వర్ధన్నపేట మండలంలో పార్టీని మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, కార్యకర్తలతో సమన్వయం సాధిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడతానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాయపురం కుమారస్వామి, బీజేపీ నాయకులు మైస రాము, సట్ల అనిల్ గౌడ్, మూల రాము, సుల్తాన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## దమ్మన్నపేటలో ఐకేపీ వద్ద కొనుగోలు కేంద్రం ప్రారంబించిన కలెక్టర్, ఎమ్మెల్యే

**- రైతులకు బోనస్ హామీ... సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి**

ఏప్రిల్ 21 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్ /వర్ధన్నపేట)

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామంలో రైతులకు ఉపయుక్తంగా నిలిచే ఐకేపీ (ఐకేపీ) ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా సమగ్రాభివృద్ధి సంస్థ (సెర్ప్ ) ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సత్యశారద, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు హాజరై కేంద్రాన్ని ప్రారంభించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్



ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వాలు రైతులను నిర్లక్ష్యం చేశాయని విమర్శిస్తూ, తమ ప్రభుత్వం రైతు రుణ మాఫీతో పాటు రైతు భరోసా పథకాల ద్వారా రైతులకు మద్దతు ఇస్తోందని తెలిపారు. ప్రతి రైతుకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ఐకేపీ కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. వర్షాకాల ప్రభావంతో అవసరమైన గన్నీ బ్యాగులు, తూకపు పరికరాలు, ఇతర సౌకర్యాల కొరత ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. రైతులు తమ పంటను నేరుగా కేంద్రానికి తీసుకువచ్చి సరైన ధర పొందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్ సత్యశారద మాట్లాడుతూ రైతుల నుంచి ధాన్యం కొనుగోలులో పారదర్శకత పాటించాలని అధికారులకు సూచించారు. రైతుల కష్టానికి తగిన ప్రతిఫలం అందేలా ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీవో, ఎంఆర్ఓ విజయ్ సాగర్, ఎంపీడీవో వెంకటరమణ, ఏఓ విజయ్ కుమార్, ఏఎంసీ ఛైర్మన్ నరకుడు వెంకటయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, ఐకేపీ ఇంచార్జ్ అనిత, సీసీ రేణుక, రైతులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రైతులకే ప్రాధాన్యం... పాలనలో మార్పు సంకేతం,దమ్మన్నపేటలో ఐకేపీ కేంద్రం ప్రారంభం రైతులకు ఊరటనిచ్చే చర్యగా భావిస్తున్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా మధ్యవర్తుల ఇబ్బందులు తగ్గి, రైతులకు నేరుగా లాభం చేకూరే అవకాశం ఉందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రతి విద్యార్థి స్వతంత్రంగా చదవగలిగే స్థాయికి చేరుకోవడమే లక్ష్యం

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి - ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంతో పఠన సామర్థ్యంలో గణనీయమైన పురోగతి - వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టితో ప్రత్యేక పాఠ్యసామగ్రి.**


ఖమ్మం ఏప్రిల్ 21( ప్రజా కలం న్యూస్) ప్రతి విద్యార్థి స్వతంత్రంగా చదవగలిగే స్థాయికి చేరుకోవడమే లక్ష్యంగా ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఖమ్మం ఎస్ ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన ఎవ్రీ చైల్డ్ రీడ్స్ విజయోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గత ఆరు నెలలుగా జిల్లాలో విజయవంతంగా అమలు చేసిన ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం వల్ల విద్యార్థుల పఠన సామర్థ్యం గణనీయంగా పెరిగినట్లు స్వతంత్ర సంస్థ నిర్వహించిన తనిఖీల్లో వెల్లడైందని తెలిపారు. ఈ పురోగతిపై వారు సంతోషం వ్యక్తం చేశారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలంటే పఠన సామర్థ్యం అత్యంత కీలకమని భావించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పిల్లలతో ప్రత్యక్షంగా సంభాషిస్తూ నిర్వహించామని, వారానికి ఒకసారి అంచనాలు నిర్వహిస్తూ, ఫలితాల ఆధారంగా వ్యూహాలను మారుస్తూ ముందుకు తీసుకెళ్లామని అన్నారు.

విద్యార్థుల స్థాయిని బట్టి ప్రత్యేక పాఠ్య సామగ్రిని రూపొందించామని, ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి వారికి వేర్వేరు విధానాలు అమలు చేశామని తెలిపారు. ఏఐ సాంకేతికతతో ప్రత్యేక యాప్‌ను అభివృద్ధి చేసి, ఉపాధ్యాయులపై అంచనాల భారం లేకుండా సులభంగా విద్యార్థుల ప్రగతిని అంచనా వేయగలిగే విధంగా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఆనందదాయకంగా రూపొందించడంతో పిల్లలు ఆసక్తిగా పాల్గొన్నారని పేర్కొన్నారు. డిసెంబర్ నెల నుంచి ప్రతిభావంతులైన విద్యార్థులకు, వెనుకబడిన విద్యార్థులకు వేర్వేరు పాఠ్య సామగ్రిని అందించామని, రోజూ పాఠశాల సమయాల్లోనే సాయంత్రం 3 నుండి 4 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ప్రతి రోజు ఉపాధ్యాయుల,విద్యార్థుల కార్యకలాపాలు, కథల పఠనం వంటి అంశాలతో సమగ్ర ప్రణాళికను అమలు చేశామని వివరించారు. అక్షరాలు, పదాలు, వాక్యాలు అనే మూడు స్థాయిలలో విద్యార్థుల పఠన సామర్థ్యాల అంచనా నిర్వహించామని తెలిపారు. అక్టోబర్‌లో కార్యక్రమం ప్రారంభించినప్పుడు సుమారు 55 శాతం విద్యార్థులు అక్షర స్థాయిలో, 34 శాతం పదాల స్థాయిలో, 11 శాతం వాక్య స్థాయిలో ఉన్నారని చెప్పారు. 21 వారాల కృషి ఫలితంగా ప్రస్తుతం 29 వేల మంది విద్యార్థుల్లో 85 శాతం మంది వాక్యాలు చదవ గలుగుతున్నారని, మొత్తం 21,309 మంది విద్యార్థులు వాక్య పఠనంలో నైపుణ్యం సాధించారని తెలిపారు. పిల్లలు సహజంగానే ఆసక్తి కలిగినవారని, వారికి పఠనంపై నమ్మకం పెరిగితే వారు మరింత జ్ఞానం స్వయంగా సంపాదించ గలరని అన్నారు. జిల్లాలోని పలు శాఖల అధికారులు కూడా పాఠశాలలను సందర్శించి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ, వెనుకబడిన మండలాలు, క్లస్టర్లలో మెరుగుదలకు సహకరించారని తెలిపారు. లిఎన్నికలు, దసరా సెలవులు వంటి అనేక అంతరాయాలు వచ్చినప్పటికీ కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగించామని, అందువల్లే మంచి ఫలితాలు సాధించగలిగామని అన్నారు. ప్రతి బుధవారం అంచనా ఫలితాలను విశ్లేషిస్తూ, నిరంతర కృషితో 11 శాతం నుంచి 85 శాతం వరకు సాధించిన ఈ ప్రయాణం ఒక్క రోజులో సాధ్యంకాలేదని, ప్రతి వారం మెరుగుదల సాధించామని తెలిపారు.

ఈ విజయానికి ఉపాధ్యాయులు, సిబ్బంది అందరూ గర్వించాల్సిన అవసరం ఉందన్నారు. తాను యూపిఎస్సి సన్నద్ధతలో ఉన్న సమయంలో అజర్ నివేదికల్లో 5వ తరగతి విద్యార్థుల్లో 55 శాతం మంది 2వ తరగతి పుస్తకాలు కూడా చదవలేరని పేర్కొనబడిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే ఖమ్మం జిల్లాలో ఇప్పుడు ఆ పరిస్థితి మారిందని అన్నారు. ఫిబ్రవరి 2026లో రాజజుల బృందం విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని అంచనా వేసిందని తెలిపారు. ఇదే సమయంలో ఎవ్రీ చైల్డ్ రీడ్స్ డేటా కూడా ఇదే స్థాయిలో ఉందని, డేటాలో ఎలాంటి వ్యత్యాసం లేకపోవడం ఈ కార్యక్రమం సమర్థతను నిరూపిస్తుందని తెలిపారు. మంచి పఠన నైపుణ్యాలు ఉండటం వల్ల విద్యార్థులు ఇతర విషయాలను సులభంగా అర్థం చేసుకుని విశ్లేషణాత్మక నైపుణ్యాలను పెంపొందించుకుంటారని చెప్పారు. రాష్ట్ర స్థాయిలో పద పఠనం సగటు 29 శాతం కాగా, ఖమ్మం జిల్లాలో 53 శాతం ఉందని, వాక్య పఠనం రాష్ట్రంలో 32 శాతం కాగా, ఖమ్మంలో 52 శాతం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం గణితం వంటి ఇతర విషయాలలో కూడా విద్యార్థుల ప్రతిభను పెంపొందించడంలో సహాయపడుతోందని అన్నారు.

ఇప్పటికే విద్యార్థులకు ఒక గొప్ప నైపుణ్యాన్ని అందించామని, రాబోయే విద్యా సంవత్సరంలో 100 శాతం విద్యార్థులు వాక్యాలు చదవగలిగే లక్ష్యంతో ముందుకు సాగాలని అన్నారు. తదుపరి దశలో విద్యార్థుల




పఠన వేగాన్ని పెంపొందించడం, అర్థ గ్రహణ నైపుణ్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. లినిమిషానికి 30, 40, 50 పదాలు చదవగలిగే లక్ష్యాలను నిర్దేశించి పని చేయాలని తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరంలో ఈ కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేసి ఇంకా మెరుగైన ఫలితాలు సాధించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు.

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఈ రోజు సివిల్ సర్వీసెస్ డే కావడం, ఇదే రోజు ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం విజయోత్సవాన్ని జరుపుకోవడం తనకు ఎంతో సంతృప్తిని కలిగించిందన్నారు. లిఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, జిల్లా యంత్రాంగం అందరూ ఎంతో నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు. గత ఆరు నెలల్లో 75 శాతం మేర పఠన సామర్థ్యంలో వృద్ధి సాధించడం విశేషమని పేర్కొన్నారు. ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం విద్యార్థుల పాఠన నైపుణ్యాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా అమలు చేసి ప్రతి విద్యార్థికి ఉపయోగపడేలా చేయాలని సూచించారు. అనంతరం ఈసిఆర్ అమలులో ఉత్తమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు మెమోంటోలు అందజేసి, విద్యార్థినీ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా విద్యా శాఖ అధికారి చైతన్య జైనీ, విద్యా శాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, సీఎంఓ ప్రవీణ్, మండల విద్యా శాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ, విద్యార్థులు, సంబంధిత అధికారులు, సాంస్కృతిక సారథి కళాకారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.




# అంగన్ వాడిలో పిల్లలకు ప్రోగ్రెస్,హెల్త్ కార్డుల పంపిణీ

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 21:

నిజామాబాద్ జిల్లా కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని కోనసముందర్ అంగన్వాడీ సెంటర్‌లో చిన్నారులకు ప్రోగ్రెస్ కార్డులు,హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ గంగాహంస పిల్లలకు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,చిన్నారుల ఆరోగ్యం,విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించడం అవసరమని అన్నారు. ప్రోగ్రెస్ కార్డులు ద్వారా పిల్లల అభ్యాస స్థాయిని, హెల్త్ కార్డులు ద్వారా వారి ఆరోగ్య పరిస్థితిని తల్లిదండ్రులు సులభంగా తెలుసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెజ్జారం రాకేష్, ఉప సర్పంచ్ భలే రావు శంకర్,అంగన్వాడి టీచర్లు జంగిటి లక్ష్మి,సుద్దపల్లి పుష్ప,నల్లూరి శారద, మధు అంగన్వాడి చిన్నారుల తల్లులు పాల్గొన్నారు. తదితరులు ఉన్నారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21 ప్రజా కలం : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండల కేంద్రానికి చెందిన ఏమిలి అరుణ్ (45) అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో



మృతి చెందిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం... అరుణ్ పండ్లు కొనుగోలు చేయడానికి ఎల్లారెడ్డి బస్టాండ్‌కు నడుచుకుంటూ వెళ్లి, తిరిగి బయటకు వస్తున్న సమయంలో కామారెడ్డి నుండి నిజాంసాగర్ వైపు వెళ్తున్న నంబర్ ౡ16 ఖదీ 3110 గల ఆర్టీసీ బస్సు అతడిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అరుణ్ తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్థానికులు స్పందించి అతడిని చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఎస్వీ హాస్పిటల్‌కు తరలించగా, చికిత్స పొందుతూ అరుణ్ మృతి చెందాడు. ఈ బస్సును కామారెడ్డి డిపోకు చెందిన డ్రైవర్ ధరావత్ కిషోర్ అతి వేగంగా నడుపుతున్నట్లు సమాచారం. మృతుడి తల్లి సురేఖ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సాయన్నను సన్మానించిన ఐకెపి సీసీలు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి)ఏప్రిల్ 21:



నిజామాబాద్ జిల్లా పిడి డీఆర్‌డీఓ కార్యాలయంలో సాయన్నను ఐకెపి సీసీలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కుంట శ్రీనివాస్,పురస్తు నరేష్, ఎడెల్లి రవి,కలిసి సాయన్నకు శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో సాయన్న చేస్తున్న సేవలు అభినందనీయమని వారు అన్నారు. భవిష్యత్తులో మరింత సేవాభావంతో ప్రజలకు తోడ్పాటు అందించాలని ఆకాంక్షించారు.

# రోడ్లను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

## ఉపకమిషనర్ రామేశ్వరరావు


ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) ఫుట్పాట్లను రోడ్లను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని గాజులరామారం ఉప కమిషనర్ శ్రీపాద రామేశ్వరరావు హెచ్చరించారు. మంగళవారం గాజులరామారం సర్కిల్ పరిధిలోని బాచుపల్లి రహదారి ఫుట్ పాత్ పైన ఉన్న ఆక్రమణలను సిఎంసి కమిషనర్ ఆదేశాల మేరకు అధికారులు కూల్చివేతలు చేపట్టారు. అట్టి నిర్మాణాలను తొలగిచాలని ఎన్ని సార్లు చెప్పిన వినకపోవడంతో అధికారులు కూల్చివేతలు నిర్వహించారు. సర్కిల్ పరిధిలో రహదారులపై అక్రమ ఆక్రమణలు చేసినచో చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది, TPS మచెందర్, సిబ్బంది పాల్గొన్నారు.




# బైరుని చెరువులో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బైరుని చెరువులో ఒక (పురుషుడి) గుర్తుతెలియని మృతదేహం తేలుతూ లభ్యమైంది. మంగళవారం ఉదయం 09:39 గంటలకు మృతదేహం గురించి పెట్రోలింగ్ మొబైల్‌కు కాల్ వచ్చింది. వెంటనే పోలీసు సిబ్బంది, మున్సిపల్ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని నీటి నుండి వెలికితీశారు.

మృతుడి వయస్సు 30 నుండి 35 సంవత్సరాల మధ్య ఉంటుందని, అతని చర్మం గోధుమ రంగులో ఉంటుందని



భావిస్తున్నారు. మృతదేహం వద్ద ఎలాంటి గుర్తింపు పత్రాలు లభించలేదు, స్థానికులు మృతుడిని గుర్తించలేకపోయారు.

బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి, తదుపరి చర్యల కోసం మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు.

మృతుడి గుర్తింపు గురించి సమాచారం తెలిసిన వారు వెంటనే బాచుపల్లి పోలీస్ స్టేషన్‌ను సంప్రదించవలసిందిగా కోరడమైనది.

ఫోన్ నెం. 1.8712663169 (బాచుపల్లి పోలీస్ స్టేషన్)

2) 8712568307 (హరీష్, ఎస్ఐ)

3) 08712663160 (ఎస్‌హెచ్ఓ, బాచుపల్లి పోలీస్ స్టేషన్)

# ఆర్టీసీ కార్మికుల సమస్యలు, పరిష్కరించాలని ప్రభుత్వ విధానాలపై రౌండ్ టేబుల్ సమావేశం




ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) స్టాఫ్ & వర్కర్స్ ఫెడరేషన్. సీఐటీయూ జీడిమెట్ల డిపో కమిటీ, సిఐటియూ కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం ఈకార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కె గీత జీడిమెట్ల డిపో జేఏసీ కన్వీనర్ రాజు రాజెఖీ సికింద్రాబాద్ రీజియన్ అధ్యక్షులు జి. రవీందర్ రెడ్డి, ఎన్ఎంయు నాయకులు బాబు, సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ.... ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం నుంచి ఎలాంటి కార్యాచరణ లేకపోవడంతో సమ్మె తథ్యమని స్పష్టమవుతున్నది.

ఇదే జరిగితే మంగళవారం అర్ధరాత్రి నుంచే మొదటి డ్యూటీ బస్సులు డిపోలకే పరిమితం కానున్నాయి. ఈలోగా సమ్మెను నిరోధించేందుకు ప్రభుత్వం ఏవైనా చర్యలు చేపడితే తప్ప ఈ నెల 22 నుంచి సమ్మె యధాతథంగా కొనసాగుతుందని సమ్మె గడువు దగ్గరపడుతున్నా ప్రభుత్వం నుంచి చర్చల ఊసే లేకపోవడంపై ఆర్టీసీ కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ తీసుకోకపోతే కచ్చితంగా సమ్మె జరుగుతుందని తేల్చిచెప్తున్నారు. 2025 మే 6న సమ్మెకు దిగనున్నట్టు ప్రకటించిన ఆర్టీసీ కార్మిక సంఘాలతో ప్రభుత్వం చర్చలు జరిపి, సమ్మెకు వెళ్లకుండా నివారించింది.

ఇప్పుడు ప్రభుత్వం. సమ్మె నివారణకు ఆర్టీసీ కార్మికుల డిమాండ్లపై ఎలాంటి చర్చలు జరపకపోవడం వలన ప్రభుత్వమే ఆర్టీసీ కార్మికులను సమ్మెకు వెళ్లే దిశగా ప్రోత్సహిస్తుందని ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ భావిస్తున్నదనీ సమ్మెకు వెళ్తున్న కార్మికులపై ఇప్పటికే డిపోల్లో అధికారులు ఆంక్షలు విధించి డిపో పరిసరాల్లో ఉన్న కార్మికులను ఫోటోలు తీయించి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని. డిపో డిఎంల ఆంక్షలకు భయపడకుండా ఆర్టీసీ కార్మికులు సమ్మెకు తరలి రావాలన్నారు. కార్మికులు ఐక్యతతో పోడాడితే ఆర్టీసీలో ఇదే చివరి సమ్మె అవుతుందన్నారు

సమ్మెకు కలిసి వస్తామన్న ఇతర సంఘాలు

బిదీర్ఘకాలం నుంచి అపరిష్కృతంగా ఉన్న ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి ఎన్నో వినతులు సమర్పించినా స్పందన లేకపోవడంతో తాము సైతం సమ్మెకు కలిసి వస్తామని జేఏసీలో లేని కార్మిక సంఘాల నేతలు ప్రకటించారు. ఈ మేరకు సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. తమ కార్యాచరణ ప్రకటించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతోపాటు యూనియన్ల పునరుద్ధరించాలని, 2021, 2025 వేతన సవరణ, 2017 పీఆర్సీ బకాయిలు, రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు సహా అన్ని సమస్యలను మంగళవారం మధ్యాహ్నంలోగా పరిష్కరించాలని ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు. లేనిపక్షంలో 22 నుంచి జరిగే సమ్మెకు తాము కూడా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారనీ అన్నారు. ఈకార్యక్రమంలో జీడిమెట్ల డిపో జేఏసీ నాయకులు గోవర్ధన్, కనకయ్య, IFTU నాయకురాలు పద్మ, కే.శీను, భాష, తిమ్మప్ప, కరుణాకర్, దుర్గానాయక్ రావుల స్వాతి

# ఇండియా కూతమి తీరుతో సామాన్య కార్యకర్తలకు మొండిచేయి

## డీలిమిటేషన్,మహిళా బిల్లుకు కాంగ్రెస్ కూటమి వ్యతిరేకం, రాజకీయ వారసుల కోసమే-రామకృష్ణ విమర్శ



కంటోన్మెంట్: ఏప్రిల్ 21
ప్రజా కలం ప్రతినిధి

పార్టీ ఏదైనా, జెండా ఏదైనా సరే.. క్షేత్రస్థాయిలో కష్టపడే సామాన్య కార్యకర్తకు మాత్రం అన్యాయమే జరుగుతోందని కంటోన్మెంట్ మాజీ వైస్ ప్రెసిడెంట్ జె రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గం మహేంద్ర హిల్స్ లో ఏర్పాటు చేసిన సమావేశం లో కాంగ్రెస్, కాంగ్రెస్ మిత్ర పక్షాల తీరు పై ద్వాజమెత్తారు. పదవుల పంపిణీలోనూ, టిక్కెట్ల కేటాయింపులోనూ కాంగ్రెస్, బీఆర్ఎస్, దక్షిణాది రాజకీయ పార్టీలు అనుసరిస్తున్న తీరుపై కార్యకర్తలు తీవ్ర అసంతృప్తి లో ఉన్నారని వెల్లడించారు. దశాబ్దాలుగా పార్టీ కోసం రక్తం ధారపోసి, జెండాలు మోస్తున్న కార్యకర్తలను పక్కనపెట్టి, కేవలం ధనవంతులు, సెలబ్రిటీలు, రిటైర్డ్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకే ప్రాధాన్యత ఇవ్వడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్యాన్ని కూని చేయడమేనని, జెండా మోసే కార్యకర్తను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారు తప్పా వారి కష్టానికి ఫలితం రావడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ తీసుకుంటున్న నిర్ణయాలు మహిళలకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు తీరని నష్టం కలిగిస్తున్నాయని కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. ప్రధాని మోడీ, కేంద్రం తీసుకున్న డీ లిమిటేషన్, మహిళా బిల్లు ఆమోదంతో కార్యకర్తలకు బంగారం లాంటి అవకాశాలు లభించేవన్నారు. ప్రతిసారీ సామాన్యులను అడ్డుకుని, మూడో తరం రాజకీయ వారసులకు ఎర్ర తివాచీ పరచడం నమ్మకద్రోహమేనని ఆర్ కే విమర్శిస్తున్నారు. డబ్బు లేని వాడికి రాజకీయాల్లో చోటు లేదన్నట్లుగా వ్యవహరిస్తూ, భూస్వాములకు, పలుకుబడి ఉన్నవారికే సీట్లు రిజర్వ్ చేయడం వల్ల నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తి దెబ్బతింటోందన్నారు. తానే స్వయంగా 25 ఏళ్లుగా నిరంతరం శ్రమిస్తున్న, సరైన న్యాయం జరగలేదన్నారు. కార్యకర్తల జీవితాలు కేవలం పార్టీ ప్రచారానికే పరిమితం కావాలా అని వారు సూటిగా ప్రశ్నించారు .మరోవైపు 2026 నాటి నియోజకవర్గాల పునర్విభజన (డీలిమి టేషన్) ప్రక్రియ దక్షిణాది రాష్ట్రాలకు, ముఖ్యంగా తెలంగాణకు రాజకీయంగా గొడ్డలిపెట్టులా మారబోతోందన్నారు. జనాభా ప్రాతిపదికన జరిగే ఈ విభజన వల్ల మన రాష్ట్రం ప్రాబల్యం తగ్గే ప్రమాదం ఉన్నా, రాజకీయ పార్టీలు మాత్రం తమ స్వార్థ ప్రయోజనాల కోసమే పాకులాడుతున్నా యని ఆరోపించారు. ఈ అన్యాయాన్ని సహించేది లేదని, అందుకే అన్ని పార్టీల కార్యకర్తలు ఏకమై ఒక ఉమ్మడి కార్యాచరణ కమిటీని (జేఏసీ) ఏర్పాటు చేసి ఉద్యమిస్తామన్నారు.. రాజకీయాలకు అతీతంగా సాగే ఈ పోరాటంలో మహిళలు, యువత కలిసికట్టుగా రాజకీయ వారసులకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయి నుంచి తిరుగుబాటు మొదలైందని, ఇకనైనా కార్యకర్తలకు న్యాయం జరగకపోతే రాజకీయంగా గట్టి గుణపాఠం తప్పదని ఆయన హెచ్చరించారు.







# రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి- - ఎల్లారెడ్డి ఆర్డీవో ప్రభాకర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21 ప్రజా కలం : రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని స్థానిక ఆర్డీవో ప్రభాకర్ సూచించారు. మంగళవారం కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలోని మత్తమాల, మాచాపూర్ పిపిసి లను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన సొసైటీ కొనుగోలు కేంద్రం లేదా ఐకెపీ సెంటర్లో మాత్రమే విక్రయించాలని సూచించారు. తూకం వేసిన బస్తాలను వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం వాతావరణంలో చోటు చేసుకుంటున్న అకాల వర్షాల నేపథ్యంలో రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట తహసిల్దార్ ప్రేమ్ కుమార్, ఐకెపీ ఏపీఎం రామనారాయణ గౌడ్, సీసీలు, రైతులు ఉన్నారు.

# జిల్లా అక్రిడేషన్ కమీటీ మెంబరుగా అల్వాల హన్మంతు నియామకం

## జర్నలిస్టు సంఘాలు హర్షం

## శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్ట్ నాయకులు

నిర్మల్ ప్రతినిది ఏప్రిల్ 21 (ప్రజాకలం) :

నిర్మల్ జిల్లా అక్రిడేషన్ కమీటీ సభ్యుడిగా సీనియర్ జర్నలిస్టు,లోక్ జాగరణ్ పత్రిక సంపాదకుడు అల్వాల హన్మంతును నియమిస్తూ ప్రభుత్వం ఉ



త్తర్వులు జారీచేసింది. జిల్లా కలెక్టర్ చేర్మెన్ గా ఉండే ఈ కమీటీలో ఆయన రెండేళ్ళ పాటు కొనసాగుతారు. ఇటు జర్నలిస్టులకు అటు ప్రభుత్వానికి మధ్య అనుసంధానకర్తగా ఉండి జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారం కోసం పని చేస్తారు. ఆయన గతంలో కూడా పలుమార్లు ఈ పదవిని సమర్థవంతంగా నిర్వహించి నీతి నిజాయితీకి మారుపేరుగా నిలిచారు. జర్నలిస్టు ల సంఘాల లో గత అర్థ శతాబ్దపు కాలంగా వివిధ హోదాలలో పనిచేసి జర్నలిస్ట్ ల సమస్యల్ని పరిష్కారానికి విశేష కృషి చేసిన అనుభవం ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టు సంఘ నాయకుడిగా హన్మంతుకు మంచి గుర్తింపు ఉంది. మరోసారి ఆయనను అక్రిడేషన్ కమీటీ మెంబర్ గా రాష్ట్ర ప్రభుత్వం నియమింపడం పట్ల సర్వత్ర హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్ర, జిల్లా లోని జర్నలిస్ట్ సంఘ నాయకులు, జర్నలిస్టులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# కవిత పార్టీ ఆవిర్భావ సభ, సిరిసిల్ల నుంచి పాదయాత్ర

హైదరాబాద్, ఏప్రిల్ 21 (ప్రజాకలం) :


తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తలపెట్టిన రాజకీయపార్టీకి రాజన్న సిరిసిల్ల జిల్లా వాసులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈనెల 25న నూతన రాజకీయ పార్టీని ప్రకటించనున్న నేపథ్యంలో జిల్లా కేంద్రం నుంచి అభిమానులు, నాయకులు పాదయాత్ర చేపట్టి హైదరాబాద్ కు చేరనున్నారు. ఉదయం సిరిసిల్లలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ జాగృతి నాయకులు వినయ్, సతీశ్ ఆధ్వర్యంలో సుమారు వంద మంది కార్యకర్తలు ఈ యాత్రను చేపట్టగా పార్టీ ఆవిర్భావ రోజున సభకు చేరానున్నారు. తొలిరోజు సాగిన ఈ పాదయాత్ర రాత్రికి సిద్దిపేట జిల్లా కేంద్రానికి చేరుకోనుంది. అక్కడ రాత్రి బస చేసిన అనంతరం, బుధవారం ఉదయం స్థానిక నాయకులతో కలిసి తిరిగి యాత్రను కొనసాగించునున్నారు. వంద కిలోమీటర్లకు పైగా సాగే ఈ యాత్ర శనివారం ఉదయం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మునీరాబాద్ వద్ద గల అద్వయ కన్వెన్షన్ సెంటర్‌కు చేరుకుంటుంది. అక్కడే నిర్వహించనున్న పార్టీ ఆవిర్భావ బహిరంగ సభలో వీరంతా పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించనున్నారు. కవిత తలపెట్టిన ఈ నూతన రాజకీయ ప్రస్థానానికి వెన్నుదన్నుగా నిలిచేందుకే తాము ఈ పాదయాత్ర చేస్తున్నామని నాయకులు ఈ సందర్భంగా వెల్లడించారు.



# దేవుడిలా వచ్చిన హైడ్రా

## - ఫలించిన పూజారి 22 ఏళ్ల పోరాటం

హైదరాబాద్, ఏప్రిల్ 10 (ప్రజా కలం ప్రతినిధి): : అనేక దేవాలయాలకు నిలయమైన జగద్గిరిగుట్టలోని చారిత్రక కోనేరుకు (గుండం) ఎట్టకేలకు కొత్త కళ సంతరించుకుంది. కోనేరు ఆక్రమణలకు గురవుతోందని, దానిని కాపాడాలంటూ అక్కడి గోవిందరాజుల స్వామి ఆలయ పూజారి నరహరి కన్నీరుమున్నీరుగా విలపిస్తూ వేడుకున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన విషయం తెలిసిందే. ఆవీడియోపై స్పందించిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ క్షేత్రస్థాయిలో పరిశీలించి కోనేరు పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం మంగళవారం రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు కోనేరులోని ఆక్రమణలతో పాటు పేరుకుపోయిన పూడికను పూర్తిగా తొలగించారు. దాదాపు 26 ట్రక్కుల నిర్మాణ వ్యర్థాలు, చెత్తాచెదారాన్ని అక్కడి నుంచి



తరలించి కోనేరుకు పూర్వ వైభవాన్ని తీసుకువచ్చారు. సుమారు ఎకరం విస్తీర్ణంలో ఉన్న ఈ కోనేరును కొందరు మట్టితో నింపి పార్కింగ్ కోసం వినియోగించుకుంటున్న క్రమంలో, కబ్జాదారుల ఆక్రమణలకు హైడ్రా చెక్ పెట్టి పునరుద్ధరణ కార్యక్రమాన్ని చేపట్టడం పట్ల స్థానికులు, భక్తులు తీవ్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి నరహరి మాట్లాడుతూ తన 22 ఏళ్ల పోరాటం ఫలించిందని ఆనందం వ్యక్తం చేశారు. కోనేరును చూడకుండానే తన జీవితం అంతమవుతుందేమోనని ఆందోళన చెందానని, కానీ ఇప్పుడు హైడ్రా రూపంలో సాక్షాత్తూ ఆ భగవంతుడే వచ్చి కోనేరును పరిరక్షించాడని కొనియాడారు. శ్రీ వెంకటేశ్వర స్వామి, హనుమాన్, జగద్గిరిగుట్ట గోవిందరాజుల స్వామి, పోచమ్మ, శ్రీ వాసవి కనకపరమేశ్వరి, శ్రీ నల్ల పోచమ్మ, శివాలయం, పరశురామాలయం, అయ్యప్పస్వామి వంటి అనేక దేవాలయాలు కొలువైన జగద్గిరిగుట్ట నగర ప్రజలందరికీ సుపరిచితమేనని, ఇలాంటి చారిత్రక నేపథ్యం ఉన్న ఆలయ భూములను, కోనేరును కాపాడటం ఎంతో శుభపరిణామం అని అన్నారు. వర్షాలు పడినప్పుడు గుట్టపై నుంచి వచ్చే నీరు ఈ కోనేరులో చేరుతుందని, అవసరమైతే బోర్లు వేసి అయినా నీటితో కోనేరును నింపుతామని ఆయన స్పష్టం చేశారు. కబ్జాలను తొలగించి ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి, హైడ్రా అధికారులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ లింబాద్రి చైర్మెన్ నా కమిషనరా..!!

### బిజెపి నాయకుడు ధోనికల నవీన్

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఏప్రిల్ 21 (ప్రజా కలం) మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి అటు చైర్మన్ గా ఇటు ఇంచార్జ్ కమిషనర్ గా ద్విపాత్రాభినయం చేస్తున్నారని, బిజెపి నాయకుడు ధోనికెల నవీన్ ఆరోపించారు. మంగళవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల



చేయాల్సి ఉండగా మున్సిపల్ చైర్మన్ సమావేశ తేదిని ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెట్పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారం లింబాద్రి మున్సిపల్ కమిషనరుగా.. మున్సిపల్ చైర్మనుగా వ్యవహరిస్తున్నట్లు చెప్పకనే చెబుతుందన్నారు. రాజ్యాంగబద్ధంగా జరగవలసిన ఎన్నికలను మున్సిపల్ చైర్మన్ తానే సొంతగా ప్రకటించుకోవడం విస్మయపరుస్తుందని అయన ఆందోళన వ్యక్తం చేసారు.రాజ్యాంగ విరుద్ధంగా జరిగితే ఎవరు ఊరుకోరని, ఎవరైనా అధికారులు సైతం చైర్మన్ కు సహకరిస్తే ఉపేక్షించేది లేదని తెలిపారు. మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ గా వున్నా అధికారి ఎన్నికల తేదీని మీడియా సమక్షంలో ప్రకటించకుండా చైర్మన్ కనుసన్నల్లో నిర్ణయం తీసుకొని ఉత్తర్వులు జారీ చేయడం ఏమిటని ప్రశ్నించారు. మున్సిపల్ ఇంచార్జ్ కమిషనరుగా ఉన్న అధికారి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పని చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ తక్షణమే చొరవ చూపి రాజ్యాంగబద్ధంగా కో ఆప్షన్ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. వేసవి కాలం సమీపిస్తున్న కనీసం పట్టణంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను పట్టించుకోకపోవడంపై చైర్మన్, కమిషనర్లపై నిరసన వ్యక్తం చేశారు. తక్షణమే పట్టణంలోని అన్ని వార్డుల్లో పర్యటించి నీటి ఎద్దడి తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# కొత్త రాజకీయ శక్తిగా ప్రజల్లోకి

### ఆశీర్వదించాలని ప్రజలకు కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి
### - యువతకు పెద్దతీట, మహిళలకు సమూచిత స్థానం
### - పార్టీ ప్రకటన రోజు అడ్డంకులు సృష్టించవద్దు



హైదరాబాద్: ఏప్రిల్ 21: ప్రజాకలం ప్రతినిధి

తెలంగాణ రాజకీయాల్లో నూతన అధ్యాయానికి తెరలేపుతూ ఈ నెల 25న కొత్త రాజకీయ పార్టీని ప్రకటిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వెల్లడించారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే ధ్యేయంగా, నూతన రాజకీయ శక్తిగా ప్రజల ముందుకు వస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. కొత్త పార్టీ ఆవిర్భావ వేడుకలకు తరలిరావాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజలకు, యువతకు ఆమె పిలుపునిచ్చారు.

**నిరంకుశత్వానికి వ్యతిరేకం- కవిత**

రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై కవిత ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్టీసీ సమ్మె చేస్తున్న కార్మికులకు తన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సమ్మె చేస్తున్న వారిని బెదిరించి సమ్మె విరమింపజేయడం దారుణమని విమర్శించారు. ఆర్టీసీని ప్రైవేటుపరం చేసే కుట్ర జరుగుతోందని, తక్షణమే సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నీటి ఎద్దడి, కరెంటు కోతలతో ప్రజలను పీడిస్తున్నా పాలక పక్షం, ప్రధాన ప్రతిపక్షం మాత్రం కేవలం సభలు, ప్రతిసభలతో బల ప్రదర్శనకే పరిమితమయ్యాయని మండిపడ్డారు. బీఆర్ఎస్ ఉట్టి కథలు, కాంగ్రెస్ పిట్ట కథలు చెబుతున్నాయే తప్ప ప్రజల వెతలను పట్టించుకునే నాథుడే లేడని ఎద్దేవా చేశారు.

యువతకు పెద్దపీట.. ఆడబిడ్డలకు గౌరవం తన కొత్త పార్టీలో యువతకు సముచిత స్థానం ఉంటుందని, మార్పు కోసం యువశక్తిని ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో ఆడబిడ్డలకు ఎప్పుడూ గౌరవం ఉండదని, ఓటమికి ప్రజలనే నిందిస్తున్నారని కవిత విమర్శించారు. జగిత్యాలలో 75 ఏళ్ల వృద్ధుడిని పార్టీలో చేర్చుకుని యువత లేనట్లు వ్యవహరించడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ తీరుపై ధ్వజం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై కవిత తీవ్ర విమర్శలు చేశారు. రాబోయే పదేళ్లు తానే సీఎంగా ఉంటానని ఆయన ఎలా చెబుతారని, అది ప్రజలు నిర్ణయించాల్సిన విషయం కాదా? అని ప్రశ్నించారు. ఢిల్లీలో ఆర్ఎస్ఎస్ పెద్దలను కలవడానికి వెళ్లిన గుంటనక్కతో సీఎం డీల్ మాట్లాడుతు న్నారని రేవంత్ రెడ్డిపై ఆరోపణలు చేశారు. కోర్టు తీర్పులను ప్రభావితం చేసేలా ముఖ్యమంత్రి వ్యాఖ్యానిస్తున్నారని, రాష్ట్రంలో ప్రతిపక్షం లేకుండా చేసే అధికారం ఆయనకు ఎవరిచ్చారని నిలదీశారు. తెలంగాణ ఉద్యమకారులను కించపరిచేలా వ్యవహరిస్తున్న జీవన్ రెడ్డి వంటి వారి తీరుపై ఆమె మండిపడ్డారు.

అడ్డంకులు సృష్టించవద్దు

కొత్త పార్టీ ఆవిర్భావం సందర్భంగా సిరిసిల్ల నుంచి కార్యకర్తలు ఇప్పటికే పాదయాత్రగా బయలుదేరారని కవిత తెలిపారు. ఈ నెల 25న రాష్ట్రవ్యాప్తంగా తరలివచ్చే వాహనాలకు ఎలాంటి ఇబ్బందులు సృష్టించవద్దని డీజీపీకి, ప్రచార హోర్డింగ్స్ విషయంలో జీహెచ్ఎంసీ అధికారులు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.ప్రజా కేంద్రీకృత రాజకీయాల కోసం ఆడబిడ్డగా వస్తున్న తనను ఆశీర్వదించాలని ఆమె ప్రజలను కోరారు.

# ఆర్టీసీ సమ్మెకు తెలంగాణ ఆర్టీసీ రాష్ట్ర మాదిగ ఉద్యోగుల సమైక్య మద్దతు

### మాదిగ ఉద్యోగుల సమైక్య రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు లక్ష్మణ్ మాదిగ,రాష్ట్ర కార్యదర్శి రేకులపల్లి శేషన్న

మల్కాజిగిరి ఏప్రిల్ 21(ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఆర్టీసీ పరిరక్షణ,ప్రభుత్వ హామీల అమలుకై 22 నుండి (21 అర్ధరాత్రి నుండి) చేపట్టనున్న సమ్మెకు తెలంగాణ రాష్ట్ర మాదిగ ఉద్యోగుల సమైక్య పూర్తి మద్దతును తెలియజేస్తుందని మాదిగ ఉద్యోగుల సమైక్య తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు లక్ష్మణ్ మాదిగ,రాష్ట్ర కార్యదర్శి రేకులపల్లి శేషన్న లు తెలిపారు.ఈ సందర్భంగా కుషాయిగూడ ఆర్టీసీ బస్ డిపో వద్ద బాబు జగ్జీవన్ రావ్, అంబేద్కర్,జ్యోతిరావు పూలే మహనీయుల




విగ్రహాలకు పూలమాలలు వేసి సమ్మె పోస్టర్ లను ప్రదర్శించి మాట్లాడుతూ గత ప్రభుత్వం లాగే ఈ ప్రభుత్వం కూడా ఆర్టీసీని క్రమక్రమంగా నిర్వీర్యం చేసే విధానాలకు పాల్పడుతుందని,కొత్త బస్సులను తీసుకురాకుండా ప్రైవేటు బస్సులను ఆర్టీసీలో పెట్టుకొని తిప్పుతూ ప్రైవేటీకరణ దిశగా ముందుకు వెళ్తున్నారని కార్మికులకు నష్టం చేసే చర్యలను చేపడుతున్నారన్నారు. ప్రజా పాలన అంటే ప్రజలకు మేలు చేసే విధంగా ఉండాలే తప్ప, ప్రైవేటీకరణకు,ఏజెన్సీలకు కట్టబెట్టే విధంగా ఉందని ఈ చర్యను వెంటనే మానుకోవాలన్నారు. తెలంగాణ ఆర్టీసీలో కార్మిక వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఆర్టీసీ యాజమాన్యం,ప్రభుత్వంపై నిరసనగా చేపట్టిన సమ్మెకు పూర్తిగా తెలంగాణ రాష్ట్ర మాదిగ ఉద్యోగుల సమైక్య మద్దతు ప్రకటిస్తుందని ఈ సందర్భంగా వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లూరి బాబు,రాష్ట్ర సెక్రెటరీ గౌడ రవి కిరణ్,సి హెచ్ నర్సింగ్ రావు,కుషాయిగూడ బస్సు డిపో జేఏసీ చైర్మన్ యుగంధర్ రెడ్డి మరియు ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ,జేఏసీ నాయకులు,మహిళలు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌సీఏలో రాజకీయ జోక్యం చట్ట విరుద్ధం

### టీసీఏ జనరల్ సెక్రటరీ ధరం గురువ రెడ్డి
### అవినీతిపరులకు అడ్డ,సీఎం,సీఎంఓ పేరు చెప్పి చక్రం తిప్పుతున్న వైనం
### సుప్రీం, హై కోర్ట్ లో కేసులు,సిఐడి విచారణకు అడ్డుకుంటున్న రాజకీయ నేత




హైదరాబాద్, ఏప్రిల్ 21: ప్రజా కలం ప్రతినిధి: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ)లో సాగుతున్న అసంవిధానిక కార్యకలాపాలు, పరిపాలనా పతనం మరియు రాజకీయ జోక్యంపై తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టీసీఏ) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీసీఏ ప్రతినిధులు మాట్లాడుతూ.. గత కొంతకాలంగా తాము లేవనెత్తుతున్న అంశాలనే మాజీ క్రికెటర్లు అర్షద్ అయూబ్, శేష్ నారాయణ,జాన్ మనోజ్ చేసిన బహిరంగ ప్రకటనలు ధ్రువీకరిస్తున్నాయని పేర్కొన్నారు. హెచ్‌సీఏ వ్యవహారాల్లో ముఖ్యమంత్రి, సీఎంఓ కార్యాలయం పేరు పదే పదే వినిపించడం దురదృష్టకర మని, సీఎం ఆదేశాల మేరకే జీవన్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్న మాజీ కార్యదర్శి చేసిన వ్యాఖ్యలు అనేక అనుమానాలకు తావిస్తున్నాయని టీసీఏ విమర్శించింది. క్రికెట్ పాలన రాజ్యాంగబద్ధంగా సాగాలి తప్ప రాజకీయ మార్గాల ద్వారా కాదని, కొందరు వ్యక్తులు తమ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి ముఖ్యమంత్రి పేరును కవచంలా వాడుకుంటున్నారని ఆరోపించారు.?హెచ్‌సీఏలో జరుగుతున్న అక్రమాలపై పూర్తి ఆధారాలతో ఫిర్యాదులు చేసినప్పటికీ సీఐడీ దర్యాప్తుకుచేపట్టకుండా అడ్డుకుంటు న్నారని, దోషులను శిక్షించాల్సింది పోయి కొందరు మంత్రులు, అధికారులు వారిని కాపాడటం ఏంటని టీసీఏ ప్రశ్నించింది. గత రెండు నెలల్లో తాము ఇచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి పురోగతి లేకపోవడం వెనుక ఉన్న కారణాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేసింది. హెచ్‌సీఏపై ఎలాంటి కేసులు లేవంటూ కొందరు అధికారులు చేస్తున్న ప్రచారాన్ని ఖండించారు.

సుప్రీం కోర్టు, హైకోర్టులలో సుమారు 20కి పైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని స్పష్టం చేశారు. రాజకీయ రక్షణ ఉందన్న ధీమాతో హెచ్‌సీఏ ప్రతినిధులు, బీసీసీఐ ఆదేశాలను సైతం లెక్కచేయడం లేదని, ఇది లోధా కమిటీ సంస్కరణల స్ఫూర్తిని దెబ్బతీయడమేనని వెల్లడించారు.?హెచ్‌సీఏలోని ఆర్థిక అక్రమాలు, ఫోర్జరీ డాక్యుమెంట్లు,నకిలీ సభ్యత్వాలు, అక్రమ లీగ్ అనుమతులపై సీబీఐ లేదా ఎస్ఎఫ్ఐఓ (SFIO) వంటి స్వతంత్ర సంస్థలతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.క్రికెట్ సంస్థలు ఆటగాళ్ల భవిష్యత్తు కోసం మాత్రమేనని, అవి అవినీతిపరులకు నిలయాలు కాకూడదని స్పష్టం చేశారు. తెలంగాణ యువతకు క్రికెట్‌లో సమాన అవకాశాలు దక్కేలా, వ్యవస్థను ప్రక్షాళన చేసే వరకు తమ చట్టబద్ధమైన పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# తెలంగాణ జాగృతి పార్టీలో చేరిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బాలయ్య.

సంగారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 21( ప్రజా కలం): ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బాలయ్య తెలంగాణ జాగృతి పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో మంగళవారం నాడు జాగృతి పార్టీలో చేరారు.ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ జాగృతి పార్టీ అధ్యక్షురాలు కవిత ఆహ్వానం మేరకు ఆ పార్టీలో చేరానని, పార్టీ కోసం మరియు తమ ప్రజల కోసం మరింత ఉత్సాహంగా ముందుకు సాగుతామని అన్నారు.తమ ఆహ్వానాని గౌరవించి తమపై నమ్మకంతో పార్టీలో చేరినందుకు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బాలయ్యను ఆ పార్టీ అధ్యక్షురాలు ప్రత్యేకంగా అభినందించారు. పార్టీలో వారికి తగిన స్థానం కల్పిస్తామని ధీమా వ్యక్తం చేశారు.




Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA, PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com



## ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి అక్రమ కట్టడాలు చేపడితే సహించేది లేదు

### కాంగ్రెస్ పార్టీ నాయకుల హెచ్చరిక

మహేశ్వరం, ఏప్రిల్ 21,(ప్రజా కలం)


ప్రజా శ్రేయస్సు కోసం మన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మాస్టర్ ప్లాన్ నిబంధనలను అతిక్రమించి, అక్రమ కట్టడాలు చేపడితే ఎంతటి వారైనా సరే కఠిన చర్యలు తప్పవని కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. అల్మాస్ గూడ – గుర్రం గూడ ప్రధాన రహదారిలో, టెలికామ్ కాలనీ మరియు న్యూ తిరుమల నగర్ మధ్య ఉన్న 100 ఫీట్ల మాస్టర్ ప్లాన్ రోడ్డు విస్తరణ స్థలాన్ని ఆక్రమించి చేస్తున్న నిర్మాణాలపై వారు జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేశారు.?ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ "నగర ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి, సుపరిపాలనకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రజలకు ఇబ్బంది కలిగించేలా మాస్టర్ ప్లాన్ రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడం అన్యాయం. గతంలో ఫిర్యాదు చేసినా, నిబంధనలను బేఖాతరు చేస్తూ మళ్లీ పనులు మొదలుపెట్టడం వెనుక ఉన్న స్వార్థపరుల ఆటలు సాగనివ్వం.?ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసేలా ప్రవర్తిస్తూ, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై అధికారులు కఠినంగా వ్యవహరించాలి. సదరు నిర్మాణ అనుమతులను తక్షణమే రద్దు చేసి, ఆ అక్రమ కట్టడాన్ని నిలిపివేయాలి. ప్రజల సౌకర్యార్థం రోడ్డు విస్తరణ పనులు సజావుగా సాగేలా చూడటమే మా లక్ష్యం. అక్రమ ఆక్రమణలను అడ్డుకోవడంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుంది" అని వారు స్పష్టం చేశారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు చట్టాలపై అవగాహన అవసరం.

### - జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య.

సంగారెడ్డి, ప్రతినిధి ఏప్రిల్ 21:( ప్రజా కలం):

సంగారెడ్డి జిల్లా హత్నూర గ్రామ పంచాయతీ కార్యాలయంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం బాల్య వివాహ చట్టంపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించ బడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య మాట్లాడుతూ, పిల్లల హక్కులు, భద్రత కోసం ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించి గ్రామాలను బాల్య వివాహ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.



పాక్సో చట్టం ద్వారా బాలలపై జరిగే లైంగిక నేరాలకు కఠిన శిక్షలు అమలు అవుతున్నాయని వివరించారు. అలాగే డొమెస్టిక్ వైలెన్స్ చట్టం ద్వారా కుటుంబంలో మహిళలు ఎదుర్కొనే హింసకు చట్టపరమైన రక్షణ లభిస్తుందని తెలిపారు. సోషల్ మీడియా వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ వేధింపులు, ఆన్లైన్ మోసాల పట్ల మహిళలు, యువత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి అన్యాయం జరిగినా భయపడకుండా చట్టపరమైన సహాయం పొందాలని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వృద్ధుల సంరక్షణ బాధ్యత కుటుంబ సభ్యులదేనని, పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలని సూచించారు. గ్రామస్థులందరూ చట్టాలపై అవగాహన పెంపొందించుకొని సమాజంలో న్యాయం, సమానత్వం నెలకొల్పేందుకు సహకరించాలని కోరారు. ఏదైనా న్యాయ సహాయం అవసరమైతే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హత్నూర పోలీస్ సబ్ఇన్స్పెక్టర్, గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.





## సిద్దిపేట జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీతో కలెక్టర్ సమావేశం.

### 2026-28 మీడియా అక్రిడేషన్ కార్డుల జారీపై సమావేశం.

సిద్దిపేట ప్రజాకలం ఏప్రిల్ 21.

మంగళవారం జిల్లా కలెక్టర్ కే. హైమావతి ఐడిఓసి మినీ సమావేశ మందిరంలో జిల్లాలో నూతనంగా ఎంపికైన జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2026-28 కాలానికి మీడియా అక్రిడేషన్ కార్డుల జారీపై సమీక్షించారు. ముందుగా కమిటీ సభ్యులుగా ఎంపికైన వారికి కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో జర్నలిస్టులకు మీడియా అక్రిడేషన్ జారీ ప్రక్రియ చేపట్టాలని సూచించారు. ఆన్లైన్లో అందిన దరఖాస్తులు, ఆయా మీడియా సంస్థలు సమర్పించిన జాబితాలు, సంబంధిత జీవో ప్రతులను పరిశీలించి అర్హులైన జర్నలిస్టులకు నూతన అక్రిడేషన్ కార్డులు అందించేందుకు కమిటీ సభ్యులు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులతో కలిసి సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిపిఆర్ఓ రవికుమార్, సమాచార శాఖ డిఈ భూపాల్, కమిటీ సభ్యులు కలకుంట్ల రంగాచారి, కే.మహిపాల్ రెడ్డి, వంగ రాజు, పైడిపల్లి అరుణ్ కుమార్, బి.వంశీధర్, కూతురు రాజిరెడ్డి, ఐతే శ్రీనివాస్, ఎం.గిరిబాబు, సమాచార శాఖ సీనియర్ అసిస్టెంట్ రాంబాబు, సిబ్బంది రాములు, మహేష్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ మహిళ ద్రోహిగా కాంగ్రెస్ పార్టీ

### బిజెపి రాష్ట్ర నేత కోలన్ శంకర్ రెడ్డి ఆరోపణ



మహేశ్వరం, ఏప్రిల్ 21, (ప్రజా కలం)

దేశ మహిళ ద్రోహిగా కాంగ్రెస్ పార్టీ నిలిచిందని బిజెపి రాష్ట్ర నేత కోలన్ శంకర్ రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట సభల్లో మహిళా బిల్లు ను వ్యతిరేకించి కాంగ్రెస్ దాని మిత్ర పక్షాలు దేశ మహిళల అభివృద్ధిని , వారి హక్కులను కాలరాసే కుట్రలకు పాల్పడి అసెంబ్లీ, పార్లమెంట్ లలో వారి ప్రాతినిధ్యమును లేకుండా బిల్లు ని అడ్డుకుని, దక్షిణ భారత దేశంలో సీట్లు పెరగ కుండా. దేశ చరిత్రలో ఒక శని గా మహిళ ద్రోహిగా నిలిచిందన్నారు. దేశ ప్రజలు కాంగ్రెస్ ను కోలన్ శంకర్ రెడ్డి క్షమించ రాదని అన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన నక్క రాములు గౌడ్

గజ్వేల్ :21 ఏప్రిల్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 15 వ వార్డ్ సంగుపల్లి లో ఎర్రోళ్ల పోశవ్వ అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ మంగళవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపి తక్షణ సహాయంగా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జోగిని లక్ష్మణ్,బాగమల్లు మల్లేశం,మన్నె కృపానందం,బక్కోళ్ల యాదగిరి,బడే సత్యనారాయణ,ఆర్.ముత్యాలు, బడే రవి,మన్నే బిక్షపతి తదితరులు పాల్గొన్నారు



# ఎంపిటీసి, జెడ్పీటీసీ ఎన్నికలకు సిద్ధం కండి

### - కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు దిశా నిర్దేశం.
### - సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశం లో కార్యకర్తలకు, నాయకులకు మంత్రి దామోదర రాజనర్సింహ పిలుపు.
### - మహిళా బిల్లు విషయం లో బీజేపీ చేసిన కుట్రలను ప్రజల్లోకి తీసుకెళ్లండి -
### - డిసిసి అధ్యక్షురాలు, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి.

సంగారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 21( ప్రజా కలం):

సంగారెడ్డి పట్టణం లోని ఓ ప్రైవేట్ హోటల్ లో మంగళవారం సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశం జరిగింది. డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి ఆధ్వర్యం లో జరిగిన ఈ సమావేశానికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రి తో పాటు జహీరాబాద్ ఎంపి సురేష్ షెట్కార్ , మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు, పఠాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ ప్రభుత్వం , పార్టీ కలిసి సమన్వయంతో ముందుకు వెళ్తేనే విజయం సాధిస్తామని అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలిచామని, మున్సిపల్ ఎన్నికల్లో సైతం అత్యధిక స్థానాలు కైవసం చేసుకున్నామన్నారు. అయినప్పటికీ జిల్లాలో ఇంకా నాయకుల మధ్య సమన్వయం రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎన్ని సంక్షేమ పథకాల ను చేపట్టినా, ఆ సందేశాన్ని, స్ఫూర్తి ని ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తల పైనే ఉంటుందన్నారు. కార్యకర్తల కు సముచిత స్థానం ఇవ్వాలని సూచించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఇప్పటినుండే సన్నద్ధం కావాలి, పార్టీ నాయకుల మధ్య వర్గ పోరు ఉండొద్ద న్నారు. నాయకుల



మధ్య అభిప్రాయ బేధాలు ఉండటం సహజమే.. కానీ వర్గ పోరు వల్ల పార్టీ కి నష్టం జరుగుతుందన్నారు. డెబ్బై వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని, ఇప్పటివరకు కేవలం ఆరోగ్య శాఖ లోనే దాదాపు ఇరవై వేల ఉద్యోగాలు ఇచ్చామని వివరించారు. లక్ష ఇరవై వేల కోట్ల రూపాయలు ను రైతు బంధు రూపం లో రైతులకు అందించామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని గ్రామగ్రామాన విజయవంతంగా అమలవుతోందన్నారు . నలభై ఆరు లక్షల మంది మహిళలకు ఆరోగ్య పరీక్షలు చేపట్టామని, దేశం లో ఎక్కడా లేనివిధంగా డిజిటల్ హెల్త్ కార్డ్ లు అందించేందుకు కృషి చేస్తున్నా మని తెలిపారు. జహీరాబాద్, నారాయణ్ ఖేడ్ ఆసుపత్రులలో మరో 50 పడకలు అదనంగా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. సంగారెడ్డి మెడికల్ కళాశాల లో భవిష్యత్తు లో పీజీ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నరు. సింగూరు ప్రాజెక్టు ను పర్యాటకంగా అభివృద్ధి చేస్తాం. 200 కోట్లతో సింగూరు ప్రాజెక్టు ను టూరిజం స్పాట్ గా అభివృద్ధి చేస్తామన్నారు. విద్య, వైద్యం, సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ బాధ్యత అని ఆ దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో ప్రభుత్వం ముందుకెళ్తోంది అని అన్నారు. మహిళా బిల్లు కు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ వ్యతిరేకం కాదని సెపరేట్ గా బిల్లు పెడితే కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతిస్తుందన్నారు. డీలిమిటేషన్ ఉన్నా లేకున్నా మరోసారి రేవంత్ రెడ్డి నాయకత్వం లో ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని పిల్పునిచ్చారు. నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ఎలా ప్రజల్లోకి తీసుకెళ్తున్నాం, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలా గెలిచాం, మన బలాబలాలు , లోపాల పై చర్చించు కోవాలి అన్నారు. వచ్చే ఎంపీ టీ సి , జెడ్పీటీసీ ఎన్నికల్లో ఎలా ముందుకు వెళ్లాలి అనే విషయం లో చర్చ జరగాలన్నారు. మూడేళ్ల కు పైగా మండలస్థాయి లో పనిచేసిన వారికి, జిల్లా స్థాయి లో పదవులు ఇచ్చి, వారి స్థానం లో మండలం లో కొత్తవారిని నియమించాలని సూచించారు. ప్రభుత్వం ఉన్నది కాబట్టి అభ్యర్థుల ఎంపిక లో పోటీ ఉందని, మన మధ్యే మనకే పోటీ వల్ల పార్టీ కి నష్ట జరుగుతుంద న్నారు. మొన్న పార్లమెంట్ లో జరిగిన పరిణామాల ను, ఎందుకు మహిళా బిల్లు ను కాంగ్రెస్ పార్టీ అడ్డుకుందో , మహిళా బిల్లు విషయం లో బీజేపీ కుట్ర లను సైతం పార్టీ పరంగా చర్చ జరగాలి, ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జహీరాబాద్ ఎంపి సురేష్ షెట్కార్ మాట్లాడుతూ మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 70% మంది సర్పంచ్ లు గా గెలిచారన్నారు. నాయకుల మధ్య సమన్వయం ఉం డాలి, అన్ని నియోజకవర్గాల్లో సమన్వయం తో పని చేయా లని పిలుపునిచ్చారు. దేశం లో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రం లో సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని, సన్న బియ్యం, ఇందిరమ్మ గృహ పథకాల పట్ల ప్రజల్లో మంచి స్పందన వస్తోందన్నారు. ఎన్...

# మేడిగడ్డ బ్యారేజీ పనుల్లో కేఎల్ఆర్ ఇండస్ట్రీస్

### - నాణ్యతా ప్రమాణాలను సీఎంకు వివరించిన లక్ష్మారెడ్డి
### - మట్టి పరీక్షల తర్వాత పునరుద్ధరణ పనులు - కాంగ్రెస్ నేత కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 21, (ప్రజా కలం)

సాంకేతిక బృందంతో మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణ పనుల్లో భాగస్వామ్యం అయింది కె ఎల్ ఆర్ ఇండస్ట్రీస్ ప్రాజెక్టు రీడిజైన్ పేరుతో వేల కోట్ల ప్రజాధనం వృధా చేసి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు భవిష్యత్ పై సీఎం రేవంత్ రెడ్డి నిన్న రివ్యూ మీటింగ్ నిర్వహించారు.మట్టి పరీక్షలు చేసిన తర్వాత పూర్తి సామర్థ్యం ఉండేలా నిర్మాణం చేపట్టాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తుందని కాంగ్రెస్ నేత కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు.గత రెండ్రోజులుగా జయశంకర్ భూపాలపల్లిలో ఉండి మేడిగడ్డ బ్యారేజీ



పనుల పునరుద్ధరణ, సాంకేతిక అంశాలపై నిపుణుల బృందంతో చర్చిస్తున్నారు.గతంలో జరిగిన తప్పులు మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించినట్లు కిచ్చెన్నగారు తెలిపారు.

బ్యారేజీ కూలిపోవడానికి గత కారణాలను డ్రిల్లింగ్ ఇతరాత్రా పనుల ద్వారా అన్వేషిస్తున్నట్లు చెప్పారు.సాంకేతిక అంశాలు పూర్తి చేసి... నవంబర్ లో పునరుద్ధరణ పనులు మొదలు పెడితే వచ్చే ఏడాది సాగునీటిని అందుబాటులోకి తీసుకురావొచ్చని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.




## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాల

మహేశ్వరం, ఏప్రిల్ 21, (ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లోని బాలాపూర్ ఎక్స్ రోడ్ లో ఉన్న శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు పరీక్షలు ఏవైనా ఫలితాలలో మాత్రం టాప్ ప్లేస్ నిలుస్తున్నారు. వారం క్రితం విడుదల అయినా ఇంటర్మీడియేట్ పరీక్ష ఫలితాలలో నే కాదు నిన్న విడుదల అయినా జె ఈ ఈ మైన్స్ ఫలితాలలో కూడా ఫలితలా విధ్వంసం సృష్టించారు. దాంట్లో దినేష్ ఎయిర్ 793 ర్యాంక్, కిషోర్ ఎయిర్ 1612 ర్యాంక్ , శ్రీరామ్ ఎయిర్ 3916 ర్యాంక్ , కృష్ణ ఎయిర్ 5572 ర్యాంక్ లు సాధించి బాలాపూర్ పట్టణ పరిసర ప్రాంతాలలో తిరుగులేని కాలేజీ శ్రీ వాగ్దేవి జూనియర్ కాలేజీ గా మరోసారి నిరూపించారు. అంతే కాకుండా 90 శాతం పైన 16 మంది విద్యార్థులు 32 మంది విద్యార్థులు అడ్వాన్స్ ఎగ్జామ్ కి క్వాలిఫై అయి సత్తా చాటారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తలితండ్రులకు కళాశాల చైర్మన్ శ్రీ సిద్ధాలా బీరప్ప గారు, వైస్ చైర్మన్ శ్రీ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు శ్రీ పోలోజు రవి కుమార్, తిపర్తి నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్‌లో అక్రమ కూల్చివేతలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 21,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బడంగ్‌పేట్ పరిధిలో జరుగుతున్న అక్రమ కూల్చివేతలపై, ముఖ్యంగా ఫుట్‌పాత్‌ల తొలగింపులపై



ఎమ్మెల్యే ఆరా తీశారు. అలాగే త్రాగునీరు, శానిటేషన్ సమస్యలు, టెండర్లు ఖరారైనప్పటికీ ఇంకా ప్రారంభం కాని అభివృద్ధి పనులు మరియు పూర్తికాని పనుల పురోగతిపై సమగ్రంగా సమీక్షించారు. ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య , డిఈ, ఏఈ, టౌన్ ప్లానింగ్ అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రావిరాల వండర్లా వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### గుర్తు తెలియని వాహనం ఢీకొని తండ్రి, కుమారుడు మృతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఆదిభట్ల పోలీసులు

మహేశ్వరం, ఏప్రిల్ 21,(ప్రజా కలం)

ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది, ఈ దారుణ ఘటనలో తండ్రి, కుమారుడు ప్రాణాలు కోల్పోయారు,ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్డుపై, రావిరాలలో వండర్ సమీపంలోని ఈ ప్రమాదం జరిగింది, సాహెబ్‌నగర్ వనస్థలిపురానికి చెందిన కొమ్మగోని ప్రశాంత్ గౌడ్ తన కుటుంబ సభ్యులతో కలిసి ద్విచక్ర వాహనంపై సూర్యగిరి ఎల్లమ్మ ఆలయానికి వెళుండగా, గుర్తుతెలియని వాహనం వేగంగా వచ్చి వారి బైక్‌ను ఢీకొట్టింది,ఈ ప్రమాదంలో ప్రశాంత్ గౌడ్ (41) అక్కడికక్కడే మృతి చెందగా, ఆయన కుమారుడు శ్రీథన్ (11) తీవ్ర గాయాలతో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు ,ప్రమాదంలో గాయపడిన భార్య వాణి (38), కుమార్తె శశిక (10)లను వెంటనే



తుక్కుగూడలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు, వారి పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు,మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి తరలించారు, ఘటనపై ఆదిభట్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



## ఆరోగ్య లక్ష్మి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

### గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ సెలబ్రేషన్స్

మహేశ్వరం, ఏప్రిల్ 21,(ప్రజా కలం)

మహేశ్వరం ప్రాజెక్టు కందుకూరు మండలంలో రాచులురు సెక్టార్ సరస్వతి గూడ గ్రామంలో ఈరోజు పోషణ పక్వాడలో భాగంగా కార్యక్రమాలునిర్వహించడం జరిగింది. అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే జరిపించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గిరిజ విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ సెలబ్రేషన్స్ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఐసిడిఎస్ సూపర్వైజర్ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించే ఆక్టివిటీస్ గురించి ఆట పాట కథ సృజనాత్మకత శాస్త్రీయ పరిజ్ఞానము అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించేటప్పుడు అంగన్వాడీ టీచర్ లర్నింగ్ మెటీరియల్ ఉపయోగించి బిడ్డకు చిత్రాల ద్వారా అంగన్వాడి కేంద్రంలో యాక్టివిటీస్ ని నిర్వహించడం జరుగుతుంది. బిడ్డ శారీరకంగా సామాజిక వ్యక్తిగత భావోద్వేగా మేధో వికాసము భాషాభివృద్ధి నేర్చుకునే రీతులు బడికి సంసిద్ధత ఈ విధంగా బిడ్డను సంపూర్ణ అభివృద్ధి చేయడానికి అంగన్వాడీ టీచర్ ప్రీ స్కూల్ ఆక్టివిటీస్ ని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించడం జరుగుతుంది. ఏప్రిల్ జూలై డిసెంబర్ నెలలో పిల్లల అభివృద్ధిని అంచనా వేయడానికి పిల్లలు ఎంతవరకు యాక్టివిటీస్ ని నేర్చుకున్నారో పిల్లలను అసెస్మెంట్ చేయడం జరుగుతుంది. అంగన్వాడి సెంటర్ లో పిల్లలకి శాస్త్రీయ పరిజ్ఞానం ద్వారా బిడ్డ ఎందుకు ఏమిటి ఎలా అనే ప్రశ్నను బిడ్డలో కలిగించి సమస్య పరిష్కారాన్ని అంగన్వాడి టీచర్ తెలియజేయడం జరుగుతుంది. అంగన్వాడీ కేంద్రంలో కేవలము ప్రీస్కూల్ మాత్రమే కాకుండా పోషణ స్థాయిని మెరుగుపరచడం సరైన పోషకాహారాలు బిడ్డకు అందేలా సరైన సూచనలు ఇంటింటి గృహ సందర్శన ద్వారా బిడ్డకు ఎప్పటికప్పుడు బిడ్డ ఆరోగ్యాన్ని మెరుగుపరిచే విధంగా తగిన సలహాలు సూచనలు ఇవ్వడం అంగన్వాడీ కేంద్రంలో ప్రతి నెల ఒకటి నుండి 5వ తేదీ వరకు నాణ్యమైన బరువులు తీసి గ్రోత్ మానిటరింగ్ చేయడం ద్వారా బిడ్డ ఏ విధమైన స్థితిలో ఉన్నాడో తెలుసుకొని బిడ్డ తక్కువ బరువులో ఉన్న పిల్లలకి తగిన ఆరోగ్య పరీక్షలను ఎప్పటికప్పుడు జరిపించి బిడ్డ ఆరోగ్యంగా ఉండే విధంగా సమర్థవంతంగా కృషి చేయడం జరుగుతుంది అంగన్వాడీ కేంద్రంలో ఆరోగ్య లక్ష్మి కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు గర్భిణీ బాలింతలకు ఒక పూట సంపూర్ణ భోజనం అంగన్వాడీ కేంద్రంలో ఇవ్వడం జరుగుతుంది. ఈ ఆరోగ్య లక్ష్మి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరచుకోవాలని ఈ కార్యక్రమంలో చెప్పడం జరిగింది. ప్రతి నెలలో ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలకు బాలామృతము 16 గుడ్లను అంగన్వాడి సెంటర్లో పంపిణీ చేయడం జరుగుతుంది



సర్పంచ్ ప్రీస్కూల్ స్టాల్స్ ని ఫుడ్ స్టాల్స్ ని సందర్శించడం జరిగింది. ప్రతిరోజు మనం తినే ఆహారంలో కేవలం బియ్యం మాత్రమే కాకుండా అన్ని తృణధాన్యాల సంబంధించిన పోషకాహారాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని సర్పంచ్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సర్పంచ్ గిరిజా విష్ణువర్ధన్ రెడ్డి . సెక్రటరీ సెల్వమని అంగన్వాడి సూపర్వైజర్ శ్రీలత రాచలూరు సెక్టార్ అంగన్వాడీ టీచర్స్ అందరూ ఈ కార్యక్రమాన్ని సరస్వతి కూడా అంగన్వాడి సెంటర్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శైలజ స్వరూప వనజ. సమంత. పుష్పలత బాలమని అంగన్వాడి లో ప్రీస్కూల్ యాక్టివిటీస్ అనుభవాలను కూడా తెలియజేయడం జరిగింది బిడ్డ ప్రీస్కూల్ యాక్టివిటీస్ నేర్పించడం వల్ల బిడ్డ సంపూర్ణ అభివృద్ధి జరుగుతుందని చెప్పడం జరిగింది.

## రాంసాగర్‌లో ప్రకృతి రంగుల హరివిల్లు.

### ఎర్రటి పూలతో అలరిస్తున్న చెట్లు.. గ్రామస్తులకు కనువిందు.



సిద్దిపేట ప్రజాకలం ఏప్రిల్ 21.

సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల పరిధిలోని రాంసాగర్ గ్రామం నుండి ఎస్సీ కాలనీకి వెళ్లే మార్గమధ్యంలో పోచమ్మ, ముత్యాలమ్మ దేవాలయం సమీపంలోని చెట్లు ఎర్రటి పూలతో కళకళలాడుతూ గ్రామ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. పూలతో నిండిన ఈ చెట్లు ప్రకృతి ప్రేమికులకు కనువిందు చేస్తున్నాయి. గ్రామానికి వచ్చే వారందరూ ఈ అందమైన చెట్లను చూసి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎండాకాలంలోనూ ఈ చెట్లు సోయగంగా వికసించి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. గ్రామస్తులు చెట్ల వద్ద ఫోటోలు దిగుతూ ఆనందాన్ని పంచుకుంటున్నారు. ప్రకృతి ప్రసాదించిన ఈ అందాలను సంరక్షించాలని పెద్దలు సూచిస్తున్నారు. పచ్చ దనాన్ని కాపాడితేనే గ్రామాలు మరింత అం దంగా మారుతాయని వారు పేర్కొన్నారు.

## సమస్యల పరిష్కారానికి సహకరించండి

### ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అడ్డుకుంటే ప్రజా ఉద్యమం తప్పదు..

### బీహెచ్ఈఎల్ యాజమాన్యానికి విన్నవించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..



పటాన్ చేరు
ఏప్రిల్ 21 (ప్రజా కలం) ప్రతినిధి

పటాన్ చేరు రామచంద్రపురం డివిజన్ పరిధిలో గల బిహెచ్ఇఎల్ భూములకు సంబంధించి నెలకొన్న వివాదాలపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని.. కాలయాపన చేస్తే ప్రజల నుండి వ్యతిరేకత ఎదురుకోవాల్సి వస్తుందని బిహెచ్ఈఎల్ యాజమాన్యానికి పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సూచించారు. మంగళవారం ఉదయం బిహెచ్ఇయల్ ఈడి శ్రీనివాస్, ఏజిఎం సురన్ ప్రసాద్ లతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై చర్చించారు ప్రధానంగా ఈఎస్ఐ చర్చి సమీపంలో గల బీరప్ప గుడిని బిహెచ్ఇయల్ పరిశ్రమ భూమిలో ఉందంటూ సంబంధిత అధికారులు తొలగించడం జరిగిందని తెలిపారు. ఇది మాత్రం సమంజసం కాదని.. పరిశ్రమ ఏర్పాటు చేయకముందు నుండి గుడి అక్కడే ఉందని తెలిపారు. వెంటనే అదే స్థలంలో గుడిని పునర్నిర్మాణం చేపట్టకపోతే ప్రజల నుండి తీవ్ర నిరసన ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రజల భావోద్వేగాలకు సంబంధించిన అంశాలలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు రామచంద్రపురం రాయసముద్రం చెరువు సుందరీకరణ అంశంలో ఎందుకు అడ్డపడుతున్నారంటూ ప్రశ్నించారు. ప్రజోపయోగ అంశాలలో సహకరించాల్సింది పోయి అడ్డుకోవడం సమంజసం కాదని తెలిపారు. చెరువు సుందరీకరణ పనులకు ఎట్టి పరిస్థితుల్లో అడ్డంకులు తెలపవద్దని విజ్ఞప్తి చేశారు ఈఎస్ఐ సమీపంలో గల క్రిస్టియన్ కమ్యూనిటీ స్మశాన వాటికలో కేవలం బీహెచ్ఈఎల్ ఉద్యోగులకు..వారి కుటుంబ సభ్యులకు మాత్రమే అంత్యక్రియలకు అనుమతిస్తున్నారని స్థానికులు తన దృష్టికి తీసుకొని రావడం జరిగిందని తెలిపారు. స్థానికులకు సైతం అనుమతించాలని కోరారు. అదే విధంగా హిందూ స్మశాన వాటికలో మౌలిక వసతుల కల్పనకు అభ్యంతరాలు తెలుపవద్దని కోరారు ఈ అంశాలపై బుధవారం సాయంత్రం మరో మారు క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్లు పుష్ప నగేష్, అంజయ్య, సీనియర్ నాయకులు పరమేష్, ఐలేష్, రామచంద్రపురం పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ సంరక్షణే లక్ష్యం. -- జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

### -- అంతర్జాతీయ మదర్ ఎర్త్ డే సందర్భంగా గోడ పత్రిక ఆవిష్కరణ.

సంగారెడ్డి, ప్రతినిధి ఏప్రిల్ 21:(ప్రజా కలం):

అంతర్జాతీయ మదర్ ఎర్త్ డే వక్షాన్ని పురస్కరించుకుని, "99 రోజుల ప్రజా పాలన" కార్యక్రమంలో భాగంగా నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో రూపొందించిన గోడ పత్రికను మంగళవారం కలెక్ట్ ఛాంబర్ లో
జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ పాండుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. "భూమిని కాపాడుకుందాం", "ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిద్దాం", "పచ్చదనం పెంచుదాం" వంటి నినాదాల ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రకృతి సంపదను సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందించగలమని తెలిపారు. అలాగే, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, చెట్ల పెంపకం చేపట్టడం, నీటి వనరులను సంరక్షించడం వంటి చర్యలను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలలు, యువత పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. అందరూ కలిసికట్టుగా కృషి చేస్తేనే భూమి సంరక్షణ సాధ్యమవుతుందని, పర్యావరణ హిత చర్యలను నిరంతరం కొనసాగించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాండు, ఎన్ జీ సి జిల్లా సమన్వయ కర్త మాధవ రెడ్డి, ఎస్ జీవిఎస్, సెక్రటరీ శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## మక్తామాసన్‌పల్లి లో చలివేంద్రం ప్రారంభం

గజ్వేల్ :21 ఏప్రిల్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ నియోజకవర్గంలోని మక్తామాసన్‌పల్లి గ్రామంలో నాయకులు యువకులు గ్రామస్థుల సహకారంతో పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని చలివేంద్రం ఏర్పాటు చేశారు. చలివేంద్రం కార్యక్రమంలో గ్రామ సర్పంచ్




ఫహీమ్,ఉపసర్పంచ్ వెంకటేష్ పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో వెళ్లే పాదచారులు కార్మికులు ప్రయాణికులకు తాగునీరు అందించడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి. మట్టికుండల్లో చల్లని నీటిని ఏర్పాటు చేసి అందుబాటులో ఉంచడం జరిగింది అని ప్రయాణికులు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రజలు ఎండకు బయటకు వెళ్లకుండా వడ దెబ్బ తగలకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎండాకాలం కాబట్టి ఎక్కువ మోతాదులో త్రాగు నీటిని తీసుకోవాలని అన్నారు. ప్రజలకు అవసరమైన సేవలు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన బాల్యమిత్రులు

గజ్వేల్ :21 ఏప్రిల్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

చిన్ననాటి నుంచి ఆడిపాడి, చదువుకున్న స్నేహితుడి అకాల మరణాన్ని ఆ మిత్ర బృందం జీర్ణించుకోలేకపోయింది. ఆ స్నేహితుడి కుటుంబానికి ఎలాగైనా



అండగా నిలవాలని భావించి అందరూ కలిసి మంగళవారం రూ. 50 వేల చెక్కుతో పాటు 150 కిలోల బియ్యాన్ని మిత్రుడి కుటుంబానికి అందజేసి తమ స్నేహాన్ని చాటుకున్నారు. గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్ కు చెందిన జెయాల యాదగిరి అనే మిత్రుడు రెండు సంవత్సరాల క్రితం సంగాపూర్ రింగు రోడ్డు సమీపంలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు ఎన్నో డబ్బులు వెచ్చించి అప్పటి నుంచి చికిత్స అందిస్తున్నా ఆరోగ్యం కుదుటపడలేదు. శనివారం అనారోగ్యంతో బాధపడుతూ యాదగిరి చనిపోయాడు. అతనికి భార్య,కొడుకు తల్లితండ్రులు ఉన్నారు. మిత్రుడి మరణాన్ని తెలుసుకున్న అతని 1995 - 96 ఎస్సెస్సీ బ్యాచ్ మిత్రులందరూ కలిసి మంగళవారం యాదగిరి కుటుంబానికి రూ. 50 వేల చెక్కుతో పాటు ఒక క్వింటాల్ నర బియ్యాన్ని అందజేశారు.

## ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన ఏఐసీసీ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 21,(ప్రజా కలం)

తెలంగాణ పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని హైదర్‌గూడలోని ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో బోయపల్లి రాఘవేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బడంగ్‌పేట్‌లోని ముఖ్య సమస్యలతో పాటు, ప్రత్యేకంగా నాదర్గుల్ డివిజన్ పరిధిలో ఉన్న పలు సమస్యల గురించి చర్చించారు. ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించిన అధ్యక్షులు, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

